

# సూర్య రేఖ
తెలుగు దినపత్రిక


## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం
సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 237 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | ఆదివారం 4 జనవరి 2026 | వెల : 4/-




## తెలంగాణ నుంచే ఇవన్నీ నేర్చుకున్నాను

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందు ఉండాలి
- ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు
- వంద మైళ్ళ ప్రయాణం కూడా ఒక్క అడుగుతో ప్రారంభం అవుతుంది
- రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం
- తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చింది
- ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించింది

జగిత్యాల

జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపుఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల - మిగతా3లో

# అసెంబ్లీలో రండి.. తేల్చుకుందాం

- బీఆర్ఎస్ నేతలకు సీఎం సవాల్
- అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదు
- బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు
- అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నాం
- కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదు
- హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారు
- కేసీఆర్ సూచనలు ఇస్తే తీసుకుందామని తాము అనుకున్నాం



హైదరాబాద్

బీఆర్ఎస్ నేతలపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభకు రాకుండా గులాబీ పార్టీ నేతలు తప్పించుకుతిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. బహిరంగ సభల్లో మాట్లాడటం కాదని.. సభకు రండి నిజాలు ఏంటో తేలుద్దామని సవాల్ విసిరారు. అసెంబ్లీలో కృష్ణా నది జలాలపై చర్చ పెట్టమని తాము అడగలేదని ప్రస్తావించారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశంలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ అడిగారని చెప్పుకొచ్చారు. అందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహించి కృష్ణా నదీ జలాలపై చర్చిస్తున్నామని స్పష్టం చేశారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడారు సీఎం రేవంత్‌రెడ్డి. కేసీఆర్ సభకు ఎందుకు రాలేదో కారణమే లేదని అన్నారు. హరీశ్‌రావుకు మాట్లాడే అవకాశాన్ని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇచ్చారని.. అయినా తాము సభకు రామని వెళ్లిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్ నేతలే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయాలని తమను కోరారని.. అయితే మీ బట్టలు ఊడదీస్తామని ఒకరు, తోలు తీస్తామని మరొకరు మాట్లాడారని.. ఇప్పుడేమో కుంటిసాకులు - మిగతా3లో



## వంద కోట్ల స్కామ్.. మమత ప్రభుత్వంపై బీజేపీ ఆరోపణ

- టీఎంసీ ప్రభుత్వం రూ.100 కోట్ల అవినీతికి పాల్పడినట్లు సోషల్ మీడియా వేదికగా బీజేపీ ఆరోపణ
- ఈ మేరకు ఎక్స్ లో స్కాంకు సంబంధించి పలు వివరాలు బీజేపీ వెల్లడి
- వరద బాధితులు ఇబ్బందులు పడుతుంటే, అధికార పార్టీ నాయకులు వారికి అందించాల్సిన సాయాన్ని దోచుకున్నారని విమర్శ



## దేశాధ్యక్షుడు మదురో, ఆయన భార్య ఎక్కడున్నారో తెలియడంలేదు

- వెనెజులా ఉపాధ్యక్షురాలు
- అమెరికా దాడుల తర్వాత అధ్యక్షుడు మదురో ఆచూకీ లేకుండా పోయిన వైనం
- మదురో బతికే ఉన్నారో లేదో చెప్పాలని అమెరికాను డిమాండ్ చేసిన ఉపాధ్యక్షురాలు
- మదురో దంపతులను బంధించి దేశం దాటించామని ట్రంప్ ప్రకటన
- కారకాస్‌లో భారీ పేలుళ్లతో అమెరికా సైనిక ఆపరేషన్
- దేశాన్ని కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చిన వెనెజులా ప్రభుత్వం



## అది మినహాయింపు మాత్రమే

- దర్యాప్తు సంస్థలకు గడువు విధించడంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- దర్యాప్తు ప్రారంభం నుంచే గడువులు విధించడం సరికాదు
- న్యాయానికి విఘాతం కలిగే పరిస్థితులు తలెత్తినప్పుడు మాత్రమే కోర్టుల జోక్యం సమంజసం
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలు
- దర్యాప్తు సంస్థలకు గడువు విధించడం అనేది కోర్టులు విచారణ ముందుగానే చేసే పని కాదు

- రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికలకు 20వ తేదీలోగా నోటిఫికేషన్!
- రిజర్వేషన్లకు అనుగుణంగా బలమైన అభ్యర్థులను బరిలోకి దింపే పనిలో పార్టీ ముఖ్య నేతలు
- పార్టీల పేరుతో పోటీ చేస్తున్న అభ్యర్థులు
- పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులు లేకుండా జరిగాయి
- పురపాలక సంఘాల ఎన్నికలు పార్టీల గుర్తుల మీద నిర్వహించనున్నారు.

# బల్దియా పీఠం మనదే!

## పుర పోరుకు పార్టీల సమాయత్తం




హైదరాబాద్

పురపాలక సంఘాల పాలకవర్గాలకు ఎన్నికలు నిర్వహించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు ముమ్మరం చేసింది. ఎన్నికల సంఘం నిర్దేశించిన ప్రకారం ముసాయిదా ఓటరు జాబితాను వార్డుల వారీగా అధికారులు ప్రకటించి అభ్యంతరాలు స్వీకరిస్తున్నారు. మరోవైపు ప్రధాన రాజకీయ పార్టీలు బల్దియాల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు అవసరమైన వ్యూహాలు సిద్ధం చేస్తున్నారు. రిజర్వేషన్లకు అనుగుణంగా బలమైన అభ్యర్థులను బరిలో నిలిపేందుకు క్షేత్ర స్థాయిలో బలమున్న అభ్యర్థులను గుర్తించే పనిలో పార్టీల ముఖ్యనేతలు సర్వేలు చేపడుతున్నారు. పంచాయతీ ఎన్నికలు పార్టీల గుర్తులు లేకుండా జరిగాయి. పురపాలక సంఘాల ఎన్నికలు పార్టీల గుర్తుల మీద నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రధాన రాజకీయ పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలు ఈ పోరును ప్రతిష్ఠాత్మకంగా - మిగతా3లో



## బీజేపీకి చెక్.. కాంగ్రెస్ పార్టీతో విజయ్ పొత్తు?

- తాజా సమాచారం ప్రకారం టీవీకే.. కాంగ్రెస్ పార్టీతో పొత్తు కోసం ప్రయత్నం
- టీవీకే, కాంగ్రెస్ సహజ భాగస్వాములు
- రెండు పార్టీలు లౌకిక వాదానికి కట్టుబడి ఉన్నాయని, మత తత్వానికి వ్యతిరేకం
- టీవీకే జాతీయ ప్రతినిధి గెరాల్డ్ కీలక వ్యాఖ్యలు

# తప్పుడు చరిత్ర రాసే ప్రయత్నంలో కేంద్రం

- తప్పుడు చరిత్రను రాసే ప్రయత్నం చేస్తోంది
- ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య అంటూ తీవ్ర విమర్శలు
- 'మహాత్మాగాంధీ మన దేశంలోనే కాదు..
- ప్రపంచం గర్వించదగిన త్యాగశీలి
- ఉపాధి హామీ చట్టంలో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది



హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం తప్పుడు చరిత్రను రాసే ప్రయత్నం చేస్తోందన్నారు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్. ఉపాధి హామీ చట్టంలో మార్పులు తేవడాన్ని కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. ఉపాధి హామీ పథకానికి గాంధీ పేరు తొలగించడం హేయమైన చర్య అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తాజాగా మీడియాతో మాట్లాడుతూ.. 'మహాత్మాగాంధీ మన దేశంలోనే కాదు.. - మిగతా3లో

# నారాయణపేట చేనేత చీరలకు పంచవ్యాప్తంగా గుర్తింపు

## బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, ఎంపీ డీకే అరుణ

**నారాయణపేట జిల్లాప్రతినిధి,జనవరి03 (సూర్యరేఖ)** నారాయణపేట చేనేత చీరలకు పంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని,మరింత నైపుణ్యంతో తక్కువ సమయంలో ఎక్కువ చీరలను నేసి వ్యాపారం పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు,ఎంపీ డీకే అరుణ అన్నారు. నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ హాల్ లో నారాయణపేట చేనేత క్లస్టర్ అభివృద్ధి పథకంలో భాగంగా 72మంది చేనేత కార్మి కులకు మగ్గలు చేనేత అధునాతన యంత్రాలు, పరికరాలు జక్కడ్స్,ఫ్రేమ్ లూన్,వైడింగ్ మిషన్,ఫిర్కం డబ్బా,ఫిట్ లను శనివారం ఆమె పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ. నారాయణపేటలో నేసిన చేనేత చీరలకు మహారాష్ట్రలో డిమాండ్ ఎక్కువగా ఉందనీ, ఎక్కువ ఆదాయం పెంచుకోవాలన్నారు. తొందరగా స్కీమ్ అమలు చేస్తే..మరో విడత తొందరగా మంజూరు అవుతుందనీ,లబ్ధిదారులు 10శాతం వాటా చెల్లిస్తే..మిగతా 90శాతం వాటా కేంద్రం అందిస్తుందనీ ఆమె తెలిపారు.





ఎప్పటికప్పుడు అధికారులు చేనేత కార్మికులకు చేనేత పథకాల పైన నేతన్నలకు అవగాహన కల్పించాలన్నారు. లబ్ధిదారులకు ఉన్న అనుమానాలు అపోహలను అధికారులు తొలగించాలన్నారు.ఇప్పటివరకు మూడు విడతలు పూర్తికావాలి.కానీ మొదటి విడతలోనే ఉన్నాం..అంటే మనం ఎంత నష్టపోతున్నామో అర్థం చేసుకోవాలనీ ఆమె సూచించారు.కేంద్ర ప్రభుత్వం నుంచి వర్క్ షెడ్లు కూడా వస్తాయనీ,వర్క్ షెడ్ అనేది హౌసింగ్ స్కీమ్ లో భాగం అన్నారు.ఎంతమందికి వర్క్ షెడ్లు అవసరమో అధికారులు గుర్తించి కేంద్రానికి పంపాలని ఆదేశించారు.చేనేత కార్మికులకు పని ఒత్తిడి తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తుందన్నారు.యంత్రాల ఉపయోగంతో శారీరక శ్రమ తగ్గుతుందనీ చెప్పారు. నారాయణపేట చేనేత చీరలు మంచి క్వాలిటీతో ఉత్పత్తిఅవు తున్నాయనీ ఎగుమతి చేయగలిగితే నేతన్నలు లాభం పొందుతారని తెలిపారు. నారాయణపేట చీరలకు మంచి డిజైన్ జోడిస్తే. మరింత డిమాండ్ పెరుగుతుందనీ పేర్కొన్నారు. చేనేత అనేది గొప్ప కళా..దీంతో నారాయణ పేటను మరింత గుర్తింపు తెచ్చుకుందాం. అభివృద్ధి చేసుకుందాం అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి,ఆర్డీవో రామచందర్ నాయక్,చేనేత జౌళిశాఖ సహాయ సంచాలకులు బాబు,సహాయ అభివృద్ధి అధికారి విజయ్ కుమార్, హెచ్ డబ్ల్యు సిఎస్ కోట కొండ అధ్యక్షులు పగుడాకుల శ్రీనివాసులు,చిన్న జట్రాం చేనేత అధ్య క్షులు ఆంజనేయులు,గాంధీనగర్ సొసైటీ అధ్యక్షుడు బత్తుల సతీష్,క్లస్టర్ అధ్యక్షులు శ్రీనివాస్,నవిలే విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## రామయంపేట పట్టణంలో సావిత్రిబాయిపూలే 195వ జయంతి వేడుకలు..



**రామాయంపేట,జనవరి03(సూర్యరేఖ):**రామయంపేటలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,సావిత్రిబాయి పూలే సంఘం రాష్ట్ర కార్యదర్శి అశ్విని శ్రీనివాస్,అలాగే రమేష్ రెడ్డి,గజవాడ నాగరాజులు మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే విద్యావేత్త,మహిళల హక్కులను గుర్తించిన సంఘ సంస్కర్త అని అన్నారు.సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో చదువుకొని మహిళలకు మద్దతుగా సామాజిక న్యాయం జరగాలంటూ కులమతాలకు అతీతంగా అందరూ సమాజంలో రాణించాలని నిరంతరం పోరాటం చేసిందని అన్నారు. అణగారిన వర్గాల బాలికల కోసం అనేక పాఠశా పాఠశాలలను నెలకొల్పిన గొప్ప మహనీయురాలని అన్నారు.అలాగే ఇక్కడి ప్రాంతంలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పి ఈ మహనీయుల చేసిన గొప్ప పనులను ఇక్కడి ప్రాంత ప్రజలకు తెలియజేసిన అశ్విని శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దెమె యాదగిరి,సుందర్ సింగ్,విప్లవ కుమార్,దండు శివ,చింతల స్వామి,అబ్రమైన గంగారం,పాతూరి రాజు,సుంకోజు దామోదర్, ఎనిశెట్టి అశోక్,దాకి స్వామి,దేవుని సర్వయ్య, గణేష్,శంకర్ గౌడ్,తౌనిగండ్ల శంకర్,శశికాంత్,పిట్ల శ్రీశైలం,మట్టి యాదగిరి,భూమా సిద్ధరాములు, తదితరులు పెద్ద ఎత్తున బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వర్కాల ఆర్థిక్ జన్మదిన వేడుకలు..





**రాజేంద్రనగర్,జనవరి03 (సూర్యరేఖ)** అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని మార్కండేయనగర్ లో సీనియర్ జర్నలిస్టు వర్కాల చందు,రాధిక దంపతుల చిన్న కుమారుడు వర్కాల ఆర్థిక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఆర్థిక్ తల్లితండ్రులు కుమారుని చేత కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిజేశారు.ఈ సందర్భంగా ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని తల్లిదండ్రులు నానమ్మ అమృతమ్మ ఆశీర్వదించారు. వేడుకలలో నానమ్మ అమృతమ్మ,అత్త సునిత, అన్నయ్య శ్రేయాన్,అల్లుడు విహాన్,కోడలు ఆధ్యలు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఫిబ్రవరి 1 నుంచి కొత్త ఫాస్టాగ్ నిబంధనలు

నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్హెచ్ఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఫిబ్రవరి 1 నుంచి కార్లు, జీపులు, వ్యాన్లు సహా అన్ని వాహనాలకు నో యువర్ వెహికల్ (కేవైవీ) ప్రక్రియను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఫాస్టాగ్ కస్టమర్ల సౌకర్యాన్ని మెరుగుపరచడం, హైవేలో వారు ఎదుర్కొం టున్న యాక్టివేషన్ ఇబ్బందులను తొలగించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని వెల్లడించింది. అన్ని పత్రాలు ఉన్నప్పటికీ కేవైవీ ప్రక్రియ వల్ల ఫాస్టాగ్ యాక్టివేషన్ కోసం ఎక్కువ సమయం వృథా అవుతోందని, అందుకే ఈ నిబంధనను తెచ్చినట్లు ఎన్హెచ్ఏఐ స్పష్టం చేసింది. ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్లకు సైతం కేవైవీ అవసరంలేదని పేర్కొంది. కొత్త నిబంధనల ప్రకారం, ఫాస్టాగ్ కనిపించే విధంగా లేకపోవడం, పొరపాట్లు ఉండటం, దుర్వినియోగం కావడం వంటి సందర్భాల్లో మాత్రమే కేవైవీ తప్పనిసరి. సాధారణ కస్టమర్లకు ఇక దీని అవసరం ఉండదు. అలగే, వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధృవీకరించి ఫాస్టాగ్ ఇచ్చే సమయంలో బ్యాంకులు యాక్టివేషన్ ప్రక్రియ పూర్తి చేస్తాయి. ఒకవేళ డేటాబేస్లో వివరాలు లభించకపోతే, ఆర్సీని ఆధారంగా వెరిఫికేషన్ చేస్తాయి. ఆన్లైన్ ద్వారా కొనుగోలు చేసిన ఫాస్టాగ్లకూ ఇదే విధానం వర్తిస్తుంది.

# కోవ వంశీయుల ఆధ్వర్యంలో ఘనంగా గాంధారి మైసమ్మ జాతర

**రామకృష్ణాపూర్,జనవరి03(సూర్యరేఖ):**మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో గల గాంధారి ఖిల్లాలో కొలువుదీరిన మైసమ్మ జాతరను కోవ వంశీయులు శనివారం ఘనంగా నిర్వహించారు.ఖిల్లాపై భాగంలో పెద్ద దర్వాజాపై కొలువైన మైసమ్మ అమ్మవారికి కోవ వంశస్థులు వారి ఆచార,సాంప్రదాయాల ప్రకారం మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కోవ పరివార్ రాష్ట్ర అధ్యక్షుడు కోవ దౌలత్ రావ్ మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం పుష్యమాస పౌర్ణమి రోజున మంచిర్యాల-చంద్రపూర్ జాతీయ రహదారి గాంధారి మైసమ్మ ఆలయ సమీపంలో జెండా ఆవిష్కరించిన అనంతరం ఖిల్లాలో అమ్మవారికి మొక్కులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు.నూతన వధువులతో ఏనుగుల బావి నుండి తీసుకొచ్చిన శుద్ధ జలంతో దేవతా మూర్తులకు స్నానమాచరింపచేసి అమ్మవారిని అలకరించి నైవేద్యం సమర్పిస్తామని పేర్కొన్నారు. దాదాపు 8 వందల సంవత్సరాల క్రితం గోండు



రాజులు పరిపాలించిన ఆనవాళ్ళు గాంధారి ఖిల్లాలో ఉన్నాయని,రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జాతరకు ఆర్థిక పరంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.తమ ఉనికిని చాటి చెప్పే అనాటి గడీలను కొందరు స్వార్ధ పరులు తమ వంశానికే చెందినవని అసత్య ప్రచారాలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.ఈ జాతరలో నిర్వహణ కమిటి అధ్యక్షులు కోవ గణపతి పెంధోర్ శ్రీనివాస్,కోటప అనంతరావు,కోవ బాహుబాయ్ ఆత్రం మహేష్,పూసం సోనే రావు,గోండు వంశస్థులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో వాహనం నడిపితే జైలు శిక్ష

**కుటుంబ సభ్యుల సమక్షంలో 35 మంది వాహనదారులకు కౌన్సిలింగ్**

**పట్టణ సీఐ శశిధర్ రెడ్డి**



**మందమర్రి,జనవరి03(సూర్యరేఖ):**మద్యం మత్తులో వాహనాలు నడిపితే వాహనదారులకు జైలు శిక్ష తప్పదని సర్కిల్ ఇన్స్పెక్టర్ కె శశిధర్ రెడ్డి హెచ్చరించారు.డిసెంబర్ 31వేడుకల సందర్భంగా సర్కిల్ పరిధిలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్లో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్,రాష్ డ్రైవింగ్,రాంగ్ సైడ్ డ్రైవింగ్లలో పట్టుబడిన వాహనదారులకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం జరిగిన కార్యక్రమంలో వాహనదారులతో పాటు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో పట్టణ పోలీస్ స్టేషన్ లో కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ. క్షణికానందం కోసం మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యుల భవిష్యత్తున దృష్టిలో పెట్టుకొని బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు.మోటార్ వాహన చట్టం పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. మద్యం మత్తులో వాహనశీ నడిపి రెండోసారి పట్టుబడితే లైసెన్స్ రద్దుకు ఆర్టీవోకు సిఫారసు చేస్తామన్నారు.రక్తంలో ఆల్కహాల్ మోతాదును బట్టి న్యాయస్థానం ద్వారా జైలు శిక్షతో పాటు జరిమాన విధించడం జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.అనంతరం రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా,కౌన్సిలింగ్ కు హాజరైన వారితో రోడ్డు నిబంధనలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణాపూర్ ఎస్సై భుమేష్,పట్టణ ఎస్సై రాజశేఖర్,పోలీస్ సిబ్బంది, వాహనదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు వెయ్యండి సారు..!



**ఉగ్రవాయి గ్రామ ప్రజలు**

**కామారెడ్డి,జనవరి03(సూర్యరేఖ):** ఉగ్రవాయి గ్రామం నుంచి కామారెడ్డి జిల్లా కేంద్రానికి రోడ్డు వేయాలని ఉగ్రవాయి గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులను అధికారులను కోరుచున్నారు.ఈ రోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు నడుస్తున్నాయి. దీంతో రోడ్డు గుంతలుగా మారి ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.ముఖ్యంగా సిరిసిల్ల నుండి వచ్చే టన్నులకొద్దీ ఉసుకే లారీలు క్యాసంపల్లి రాఘవపూర్ భవానిపేట్ వారేపల్లి నుంచి వచ్చే మొరం వాహనాలు తిరగడంతో రోడ్డు మొత్తం గుంతలు పడి చిన్న బండ్లకు ఇబ్బందికరంగా మారింది.ప్రతిరోజు ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతున్నాయి.అయినా పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.నాయకులు మాత్రం మంత్రులను కలుసుకుంటా ఫోటోలు దిగుతూ కాలయాపన చేస్తున్నారు తప్ప కామారెడ్డి అభివృద్ధి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యాడు.ఇదే రోడ్డులో చుక్కాపూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఉండడంతో ప్రతిరోజు భక్తులు ద్విచక్ర వాహనాలు ఆటోలో వెళ్లి స్వామివారిని దర్శించుకుంటున్నారు.భక్తులకు కూడా చాలా ఇబ్బందికరంగా ఉందని భక్తులు ఆరోపిస్తున్నారు.మాచారెడ్డి పాల్వంచ మండల పోలీస్ స్టేషన్లో పనిచేసే సిబ్బంది కూడా డ్యూటీ అయిపోగానే కామారెడ్డి జిల్లా కేంద్రానికి ఇదే రోడ్డు వెంబడి వస్తూ ఉంటారు అయినా అధికారులు మాత్రం రోడ్డు బాగు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖ అధికారులు రోడ్డు వేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని మాచారెడ్డి పాల్వంచ గ్రామ ప్రజలు కోరుచున్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రక్తదానం..

**మంచిర్యాల,జనవరి03 (సూర్యరేఖ)** సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు రక్తదానం చేశారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలోని జనని బ్లడ్ బ్యాంక్ లో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, వేముల అశోక్ లు రక్తదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి బీసీ సమాజం ఆమెను స్మరించుకుంటూ తన జీవితాన్ని సమాజానికి తెలియజేస్తూ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బీసీ సమాజానికి చెపుతూనే కేంద్ర ప్రభుత్వం ఆమెకు సరైన గుర్తింపుని ఇవ్వకపోవడం బాధాకరం అని,ఆమె జీవితాన్ని పాఠ్య అంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.అలాగే ఆమె జయంతి, వర్ధంతిలను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో శాఖపురి భీమ్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# రంగారెడ్డి జిల్లా ఉనికి లేకుండా కుట్ర

రాజేంద్రనగర్ ను అడ్డగోలుగా విభజిస్తే సహించేది లేదు..
రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అధికార పార్టీలో
చేరినప్పటి నుంచి నియోజకవర్గానికి అనేక నష్టలు..
అస్తిత్వం కోల్పోతున్న రాజేంద్రనగర్..
రాజేంద్రనగర్ ను హైదరాబాద్ జిల్లాలో కలపొద్దు..
హైదరాబాద్ కార్పొరేషన్ నుంచి రాజేంద్రనగర్ ను తొలగించాలి..
టెక్నికల్ స్టడీ లేకుండానే ప్రాంతాలు విభజన..
రాజేంద్రనగర్ నుంచి ప్రభుత్వ కార్యాలయాలను తరలించొద్దు..
పోలీస్ స్టేషన్లను సైబరాబాద్ లిమిట్స్ లోనే ఉంచాలి..
కాటేదాన్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ల పేర్లను మార్చాలి..
రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇంచార్జ్ పట్లోల కార్తీక్ రెడ్డి



**రాజేంద్రనగర్,జనవరి03(సూర్యరేఖ)** రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని హైదరాబాద్ జిల్లాలో కలుపుతున్నట్లు లీకులు వస్తున్నాయని దానిని వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి తెలిపారు.శనివారం శివరాంపల్లి ప్రజాభవన్ బంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఐదు డివిజన్లు ఉండేవని ప్రస్తుతం17 డివిజన్లుగా మార్చారని గుర్తు చేశారు.డివిజన్ల విభజన ప్రక్రియ కూడా సరిగ్గా జరగలేదని,ప్రజల నుంచి సమాచారం తీసుకోకుండా డివిజన్లను ఎలా ఏర్పాటు చేశారని ప్రశ్నించారు. రంగారెడ్డి ఉనికి లేకుండా కుట్ర చేస్తున్నారని ఆయన ఆరోపించారు.రంగారెడ్డి జిల్లా చరిత్రను సంస్కృతిని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. విభజనపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కనీసం అవగాహన లేదని కార్తీక్ రెడ్డి విమర్శించారు. ప్రభుత్వ పనుల కోసం ప్రజలు హైదరాబాద్ కు తిరిగే పరిస్థితి తీసుకొస్తున్నారని తెలిపారు. రాజేంద్రనగర్ జోన్ లో పాతబస్తీకి చెందిన చంద్రాయణగుట్ట,ఫలక్ నుమా,జంగంమెట్, బహదూర్ పురా సర్కిలను కలపడాన్ని వ్యతిరేకించారు. శంషాబాద్ రాజేంద్రనగర్, అత్తాపూర్ నార్సింగి సర్కిల్,లను ఒకే జోన్ లో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గ్రేటర్ హైదరాబాదులో ప్రస్తుతం 300 డివిజన్లు ఏర్పాటయ్యాయని అందులో సైబరాబాద్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి రాజేంద్రనగర్ నియోజకవర్గం చెందిన డివిజన్లను సైబరాబాద్ లోనే పొందుపరచాలని విజ్ఞప్తి చేశారు.హైదరాబాద్ కార్పొరేషన్ లో రాజేంద్ర నగర్ నియోజకవర్గం కలిపితే అభివృద్ధి మొత్తం కుంటుపడిపోతుందన్నారు. అలా జరిగితే రాజేంద్రనగర్ లో ఎంఐఎం అధిపత్యం కొనసాగుతుందన్నారు.రాజేంద్రనగర్ హైదరాబాద్ కార్పొరేషన్ లో కలిస్తే పన్నులు మనం కట్టాలి, అభివృద్ధి మైనార్టీ ప్రాంతాల్లో జరుగుతుందన్నారు. 300 డివిజన్లకు ఒకే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని లేదంటే 100 డివిజన్ ల చొప్పున మూడు కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజేంద్రనగర్ ను సైబరాబాద్ లిమిట్స్ లో కలిపేంతవరకు ఉద్యమిస్తామన్నారు.

**కాటేదాన్,మైలార్ దేవ్ పల్లి డివిజన్ల పేర్లు మార్చాలి..**

మైసూర్ పాక్ లో మైసూర్ ఎలా ఉండదో అలాగే నూతనంగా ఏర్పడ్డ కాటేదాన్ డివిజన్లో కాటేదాన్ ఉండదు..మైలార్ దేవ్ పల్లి డివిజన్లో మైలార్ దేవ్ పల్లి గ్రామం ఉండదని ఎద్దేవా చేశారు.కాటేదాన్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ల పేర్లను మార్చాలన్నారు. డివిజన్ల విభజన ఆశాస్త్రీయంగా జరిగిందని వాటిని సరి చేయాలన్నారు. రాజేంద్రనగర్ లోనే సర్కిల్ కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్నారు.

**పోలీసు వ్యవస్థ చిన్నాభిన్నం చేసారు..**

రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పోలీసు వ్యవస్థను చిన్న భిన్నం చేశారని వెల్లడించారు. పోలీస్ స్టేషన్లను సైబరాబాద్ లిమిట్స్ లోనే కొనసాగించాలని అన్నారు.గతంలో రాజేంద్రనగర్ నార్సింగి అత్తాపూర్,మైలార్ దేవ్ పల్లి,శంషాబాద్ పోలీస్ స్టేషన్ లు సైబరాబాద్ లిమిట్స్ లో ఉండేవని వాటిని మార్చి హైదరాబాదు కమిషనరేట్ లో చేర్చడం సరి కాదన్నారు.

**అస్తిత్వం కోల్పోతున్న రాజేంద్రనగర్..**

రంగారెడ్డి జిల్లాలో ఉన్న రాజేంద్రనగర్ హైదరాబాద్ లో కలిపితే రాజేంద్రనగర్ ఆస్థిత్వం పూర్తిగా కోల్పోతుందన్నారు.రాజేంద్రనగర్ లో ఉన్న ప్రభుత్వ కార్యాలయలను తొలగించేందుకు కూడు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే రాజేంద్రనగర్ డిగ్రీ కళాశాలను శంషాబాద్ కు, రిజిస్ట్రేషన్ ఆఫీసును గచ్చిబౌలికి ఆర్టీవో ఆఫీస్ ను మణికొండకు తరలించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అధికార పార్టీలోకి చేరారంటే నియోజకవర్గం అభివృద్ధి పనులు వేగవంతం అవుతుందని అర్థం కాని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అధికారా పార్టీలో చేరినప్పటి నుంచి నియోజకవర్గానికి అనేక నష్టలు జరుగుతున్నాయని తెలిపారు. మెట్రోరైలు నిర్మాణం నియోజవర్గం నుంచి వేసేందుకు నాడు కేసీఆర్ చర్యలు తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాడి ఆప్రణాళికలను మార్చివేసిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు పోరెడ్డి దర్మారెడ్డి,మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు వెంకటేష్,నాయకులు సదాల వెంకట్ రెడ్డి,జీవన్ దాస్,కొత్త రాజశేఖర్ రెడ్డి,రాముయాదవ్, రాజేష్ యాదవ్,జహీరుద్దీన్, ముక్రం ఖాన్,గుమ్మడి కుమార్,సూర్యం దుర్గేష్ లక్ష్మిరాజ్,ఏర్వ సరిత, రావుల జంగయ్య,బద్దం శ్రీకాంత్ రెడ్డి,మనోహర్, కొంపల్లి జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుబంధరంగ అభివృద్ధి ప్రణాళిక లక్ష్య సాధనకు సమన్వయంతో కృషి చేయాలి

**జాయింట్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కో ఆపరేషన్/ సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్.**





**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి03 (సూర్యరేఖ)** జిల్లా భౌగోళిక స్వరూపం,డయాగ్నస్టిక్ విశ్లేషణఆధారంగా వ్యవసాయ-వాతావరణ ప్రాంతం వనరులకు అనుగుణంగా సమగ్రమైన& స్థిరమైన వ్యవసాయం అనుబంధ రంగ అభివృద్ధి ప్రణాళిక లక్ష్యసాధనకు ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన (పీఎండిడికేవై) కమిటీ సభ్యులు సమన్వయంతో కృషి చేయాలని జాయింట్ సెక్రటరీ మినిస్ట్రీ ఆఫ్ కోఆపరేషన్/ పీఎండిడికేవై సెంట్రల్ నోడల్ అధికారి రమణ్ కుమార్ ఐ.ఏ.ఎస్.ఆదేశించారు. రెండు రోజుల నారాయణపేట జిల్లా పర్యటనకు శనివారం ఢిల్లీనుంచి కలెక్టరేట్ కు వచ్చిన ఆయనకు జిల్లాఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్ పూల బొక్కే ఇచ్చి స్వాగతం పలికారు. అనంతరం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఇన్ ఛార్జీ కలెక్టర్ ప్రతీక్ జైన్,అదనపు కలెక్టర్ శ్రీను,ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ తో కలిసి పీఎండిడికేవై సమితి సభ్యులతో రమణ్ కుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పంట తీవ్రత, ఉత్పాదకత పంటకోత అనం తర మౌలిక సదుపాయాలు,ఉద్యా నవన/మత్స్యపరిశ్రమ/పశు పోషణరుణ ప్రవాహానికి వైవిధ్యీకరణతో ముడిపడి ఉన్న ఆరేళ్ల ఫలిత ఆధారిత లక్ష్యాలు ఉంటాయని ఆరు సంవత్సరాల ఫలితాన్ని సాధించడానికి అవసరమైన వివిధ పథకాలు భౌతి కలక్ష్యమని,ఈ లక్ష్యాలను భౌతిక ఆర్థికపరంగా ఆరు సంవత్సరాల వార్షిక లక్ష్యాలుగా విభజించి అభివృద్ధి చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.మొత్తం 36 పథకాలను ఆయా మంత్రిత్వశాఖల సహకారం తీసుకుని పురోగతి సాధించాలన్నారు.అవసరాలు నిధులు అంటూ వేచి చూడకుండా ఉన్న వనరులను వినియోగించుకుని,ప్రస్తుతం అమలు చేస్తున్న వాటికి అదనంగా ఆయా రంగాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.కేవలం వ్యవ సాయ రంగం ఒక్కటే అభివృద్ధి చెందితే చాలు అని అనకుండా పథకంలోని అన్ని పారా మీటర్లను పరిగణలోకి తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఇక పై ప్రతీ మూడు నెలలకు ఒక సారి వచ్చి సమీక్ష చేస్తానని,పథకం సెంట్రల్ నోడల్ అధికారిగా తన వంతు సహకారం అందిస్తానని ఆయన భరోసా ఇచ్చారు.ప్రతీ నెల జిల్లా కలెక్టర్ నేతృత్వంలో సభ్యులు పీఎండీడీకేవై పు రోగతిపై చర్చించి సమస్యలనుఅధి గమించాలని తెలిపారు. క్షేత్ర స్థాయి లో పంటలమార్పిడి,ప్రత్యామ్నాయ పంటల సాగు గురించి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు రైతు వేదికల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. రైతులకు సకాలంలో రుణాలు ఇవ్వాలని ఆయా పథకాల అభివృద్ధికినాబార్డు సహకారం తీసు కోవాలని ఆయన సూచించారు. జిల్లాలో మత్స్య సంపద,పాల ఉత్పత్తి పెంచాల్సిన అ వసరం ఉందన్నారు.అయితే జిల్లాలోని అనుగొండ గ్రామంలో ఆక్వా పార్క్ ఏర్పాటుకు ప్రతి పాదనలు పంపించడం జరిగిందని జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్ నోడల్ అధికారికి తెలిపారు. పశుసం వర్ధక శాఖ అభివృద్ధి ప్రణాళికను ఆశాఖ అధికారి ఈశ్వర్ రెడ్డి వివరించారు.వారితో పాటు జిల్లాలో నదులు,రిజర్వాయర్లు,పంటల సాగు విస్తీర్ణం,ఖరీఫ్ రబీ సీజన్ లలో రైతులు పండించే వివిధ రకాల పంటల గురించి,సాగు దిగుబడి గురించి,జిల్లా జనాభా,రైతు కుటుంబాలు,ఎరువుల వినియోగం తదితర వివరాలకు జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ నోడల్ అధికారి రమణ కుమార్ క్లుప్తంగా వివరించారు.జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు, దిగుబడి,ఉద్యాన పంటల వివరాల ను జిల్లా నోడల్ అధికారి సాయిబాబా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా ట్రైనీ కలెక్టర్ హర్స్ చౌదరి,డిప్యూటీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్,ఫణి కుమార్,నీటిపారుదల శాఖ ఈఈ బ్రహ్మానందరెడ్డి, నా బార్డ్ ఏజీఎం షణ్ముఖ చారి,ఎల్డీ ఎం.విజయకుమార్,డిఎంఓ బాలమణి, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి ప్రసాద్,డిపిఓ సుధాకర్ రెడ్డి, సైంటిస్ట్ రాజేంద్ర కుమార్ పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా అభ్యంతరాల ఫిర్యాదుకై ఈ నెల 9వ వరకు గడువు

**క్యాతనపల్లి పురపాలక సంఘం కమిషనర్ జి రాజు**



**రామకృష్ణాపూర్,జనవరి03 (సూర్యరేఖ):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ముసాయిదా ఓటర్ల జాబితా అభ్యంతరాలపై ఫిర్యాదుల స్వీకరణ జనవరి 9 వ తేదీ శుక్రవారం వరకు గడువు పొడిగించడం జరిగిందని క్యాతనపల్లి పురపాలక సంఘం కమిషనర్ జి.రాజు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అదేవిధంగా 4వ తేదీన ఆదివారం సెలవు రోజున కూడా ముసాయిదా ఓటర్ల జాబితా అభ్యంతరాల స్వీకరణ కేంద్రం పట్టణ ప్రజల సౌలభ్యం కొరకు అందుబాటులో ఉంటుందని,కావున ఫిర్యాదుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ వెంకట్ గౌడ్



**కొల్చారం,జనవరి03(సూర్యరేఖ):** మెదక్ జిల్లా కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామంలో శనివారం ఉదయం మహిళా సంఘాల గ్రూప్ సభ్యులను నూతన గ్రామ సర్పంచ్ నాయిని వెంకట గౌడ్(గజిని) శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం గ్రూప్ సభ్యులకు అంగన్వాడీ సిబ్బంది తరపున సన్మానం చేశారు.అనంతరం మహిళా గ్రూపు సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాయిని వెంకట గౌడ్(గజిని) పంచాయతీ సెక్రెటరీ ఫణీంద్ర,ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ,ఉప సర్పంచ్ నర్సింలు వార్డ్ మెంబర్స్ కాదురి సుశీల,సిఏ అశోక్,మహిళా సంఘ సభ్యులు రేణుక,రాణి,ఏఎన్ఎం ప్రవీణ,ఆశ వర్కర్ సబిత,అంగన్వాడీ సిబ్బంది పద్మ,భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అధికారులను సత్కరించిన మామిడిగట్టు నూతన పాలకవర్గ సభ్యులు




**మందమర్రి,జనవరి03(సూర్యరేఖ):** మందమర్రి మండలంలోని మామిడిగట్టు గ్రామ పంచాయతీలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్నికై కొలువు తీరిన నూతన పాలకవర్గ సభ్యులు మండల అధికారులను శనివారం ఘనంగా సత్కరించారు.మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సతీష్ కుమార్,ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి దివ్య-సతీష్,వార్డ్ సభ్యులు గడ్డం సతీష్ గౌడ్,దుర్గం కుమార్,వేల్పుల రవి,దుర్గం శ్రీనివాస్,గడ్డం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యుడీషియల్ క్రికెట్ లీగ్ ఫైనల్లో బెల్లంపల్లి అడ్వకేట్స్ ఘన విజయం



**బెల్లంపల్లి,జనవరి03 (సూర్యరేఖ):** బెల్లంపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంచిర్యాల జిల్లా జ్యుడీషియల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో బెల్లంపల్లి అడ్వకేట్స్ జట్టు ఘన విజయం సాధించింది. మంచిర్యాల క్రికెట్ జట్టుపై 36 పరుగుల తేడాతో బెల్లంపల్లి జట్టు విజయం నమోదు చేసింది.ముందుగా బ్యాటింగ్ చేసిన బెల్లంపల్లి జట్టు 8 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 94 పరుగులు చేసింది.అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన మంచిర్యాల జట్టు 58 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి పరాజయం పాలైంది.ఈ మ్యాచ్‌లో బెల్లంపల్లి జట్టు కెప్టెన్ అనిల్ కుమార్ 51 పరుగులతో అజేయంగా రాణించి జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు.

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**రాజేంద్రనగర్,జనవరి03(సూర్యరేఖ)** సావిత్రిబాయి పూలేను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని నేషనల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.ఆనంద్ అన్నారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో సావిత్రిబాయి 194వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులు నేషనల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.ఆనంద్ సీనియర్ జర్నలిస్ట్ వరకాల జ్ఞానేశ్వర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గోల్కొండ రాజకుమార్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎడ్లకాడి సూర్యం,లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో లాల్‌దర్వాజ వెంకట్ రావు గవర్నమెంట్ స్కూల్ నుంచి నలుగురు మెరిట్ అమ్మాయిలను,జిల్లా పరిషత్ గవర్నమెంట్ స్కూల్ మైలార్ దేవులపల్లి నుంచి బీసీ,ఎస్సీ,ఎస్టీ,చైతన్య వేదిక సభ్యులు వారిని గుర్తించి వారికి సన్మానించి అవార్డ్ సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి పౌరులు అంటూ వారికి మహాత్మ జ్యోతిరావు పూలే



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ ఆశయాలతో ముందుకు రావాలని వారికి కితాబిచ్చారు.అదే కాకుండా సావిత్రిబాయి పూలే మొట్టమొదటి ఉపాధ్యాయురాలని కొనియాడారు. చదువుల తల్లి సరస్వతి కాదు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.నేడు మహిళలు సమాజంలో ముందున్నరంటే అది కేవలం సావిత్రిబాయి పూలే పుణ్యమే అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కే.సుజాత,మహిళా ప్రధాన కార్యదర్శి డి.మాలతీ,గ్రేటర్ మహిళా ప్రెసిడెంట్ వార్డ్ ప్రియాంక,గ్రేటర్ ఉపాధ్యక్షులు రాధాకృష్ణ గ్రేటర్ ప్రధాన కార్యదర్శి బిక్షపతి,నల్గొండ జిల్లా వైస్ ప్రెసిడెంట్,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసాద్,గోల్కొండ రాజు,నాని సాయికృష్ణ ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు ఎంపికైన ధన్వాడ బాలుర పాఠశాల విద్యార్థులు

**ధన్వాడ,జనవరి03(సూర్యరేఖ):** ధన్వాడ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజేందర్,ప్రవీణ్ రసాయన పదార్థాలు వాడకుండా సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసే విధానంపై నారాయణ పేట జిల్లా స్థాయి సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రాజెక్టును రూపొందించారు.ఈ ప్రాజెక్టులో భాగంగా జీవామృతం పంటలకు ఎలా ఉపయోగపడుతుం దో,అంతర పంటలు ఎలా వేయాలో వాటి ప్రాముఖ్యత ఏమిటో,అలాగే పంట మార్పిడితో మనిషి ఆరోగ్యంతో పాటు పంట దిగుబడిని ఏ విధంగా పెంచుకోవచ్చో అనే విషయంపై రూపొందించిన ప్రాజెక్టు రాష్ట్రస్థాయి సైన్స్ ఎగ్జిబిషన్ కి ఎంపిక కావడం జరిగింది.ఒకే పొలంలో అంతర పంటల సాగును ఒకే సమ యంలో రెండు లేదా అంతకంటే ఎక్కువ రకాల పంటలను ఒక నిర్దిష్ట నమూనాలో ఏ విధంగా పండించడం జరుగుతుందో అనే విషయాన్ని విద్యార్థులు ప్రయోగపూర్వకంగా వివరించారు. అలాగే పంటల మార్పిడి ఒకే పొలంలో ఒకే పంటను పండించకుండా నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పోషకాలను పెంచుకోవడానికి తెగుళ్ల బెడద తగ్గించుకోవడానికి,దిగుబడిని పెంచుకోవడానికి వరుస క్రమంలో వివిధ రకాల పంటలను ఏ విధంగా మార్చి పండించడం జరుగుతుందో అనే విషయాన్ని ప్రాజెక్టు ద్వారా చూపించారు. అదేవిధంగా పొలాలకు ఎరువులు ముఖ్యంగా రసాయన ఎరువులు వాడకం వల్ల కలిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. రసాయన ఎరువులకు బదులుగా జంతువుల పేడ,కంపోస్టు ఎరువుల వంటి సేంద్రియ పదార్థాలను ఉపయోగించి భూసారాన్ని పెంచే విధంగా దిగుబడిని అధికం చేసే విధంగా పంటను ఏ విధంగా పండించుకోవాలో తెలియ పరచడం జరిగింది.ముఖ్యంగా బయో ఏజెంట్స్ అయినటువంటి తెగుళ్ల కీటకాలు కలుపు మొక్కలు,వ్యాధికారక జీవులను నియంత్రించ డానికి జీవ సంబంధిత ఏజెంట్లను ఈ విధంగా మనం పెంచుకోవాల్సి ఉంటుందో తెలియజేయ డం జరిగింది.నేల సంరక్షణ సాగు,భూసారాన్ని కాపాడుకుంటూ నేలకోతను అరికడుతూ నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ చేసే వ్యవసాయ పద్ధతిని,అలాగే అధిక దిగుబడిని పెంచుకునే విషయమై ముఖ్యంగా ఖర్చులు తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకునే మార్గాల గురించి పర్యావరణానికి హాని కలగని విధంగా పంట సాగు చేసే విధానానికి సంబంధించిన ప్రయోజనాల గురించి వివరించారు.పచ్చి రొట్ట ఎరువు నేలసారాన్ని పెంచడానికి ఎలా



ఉపయోగపడుతుందో ముఖ్యంగా పొలంలో పెంచి దున్నేసే పచ్చని పంట ముఖ్యంగా జీలుగ పంట పెసర జనుము వంటివి పండిస్తూ నేలకు పుష్కలంగా నత్రజని అందించే సేంద్రియ పదార్థాన్ని జోడించి రసాయన ఎరువుల వాడకం తగ్గిస్తూ తద్వారా భూసారాన్ని ఏ విధంగా పెంచుకోవాలో ఈ ప్రాజెక్టు ద్వారా చూపించారు. అటవీ వ్యవసాయం తద్వారా పంటలు పండించే భూమిలోనే చెట్లను కూడా పెంచడం వాటిని వ్యవసాయంలో అనుసంధానంగా ఒక భూనిర్వాహణ పద్ధతి ద్వారా నేల ఆరోగ్యాన్ని మెరుగుపరచడం దిగుబడిని పెంచడం పర్యావరణ సమతుల్యతను ఏ విధంగా సాధించాలో ఈ ప్రయోగంగా విద్యార్థులు నిరూపించారు. విద్యార్థు లు చేసిన ప్రాజెక్టు రాష్ట్ర స్థాయి సైన్సు ఫెయిర్ కుఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యా యులు ప్రదీప్ కుమార్ విద్యార్థులను,గైడ్ టీచర్ వెంకటమ్మను అభినందించారు.

# అభిమాన నాయకునికి అడుగడుగున నీరాజనాలు

**కామారెడ్డి,జనవరి03(సూర్యరేఖ):**అభిమాన నాయకునికి అడుగడుగునా నీరాజనాలు పలికారు.కొండగట్టు అంజన్న సన్నిధికి చేరుకున్న ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభిమానులు అడుగడుగునా నీరాజనాలు పలికారు.ఉదయం 10:30 కు హెలిపాడ్ ద్వారా జేఎన్టీయూ కాలేజీలో దిగిన పవన్ కళ్యాణ్ రోడ్డు మార్గాన అంజన్న సన్నిధికి చేరుకున్నారు.పవన్ కళ్యాణ్ కు వేద పండితులు పూర్ణాకుమాభిషేకంతో స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూ.36 కోట్లతో నిర్వహిస్తున్న దీక్ష మండపం 96 గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం రోడ్డు మార్గాన బృందావన్ గార్డెన్ కు చేరుకొని కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడారు.తెలంగాణలో సర్పంచులు,వార్డు మెంబర్లు విజయం సాధించి మీరంతా చాలా పెద్ద అడుగు వేశారని అన్నారు.తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ తరఫున సర్పంచులు,వార్డు మెంబర్లుగా విజయం సాధించిన అభ్యర్థులు బరిలోకి దిగిన అభ్యర్థులతో సమావేశమయ్యారు.పార్టీ నుంచి గెలుపొందిన ప్రతి అభ్యర్థికి పేరుపేరునా అభినందనలు తెలిపారు ఓటమి చెందిన వారు నిరాశ పడకుండి విజయం సాధించిన వారికి శు భాకాంక్షలు తెలియజేస్తూ ఓటమి చెందిన వారు నిరాశ పడకుండా భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు పొందడానికి కృషి చేయాలని వారికి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర జనసైనికులతో మాట్లాడుతూ. భారతదేశానికి 1947లో స్వతంత్రం బస్తీ 48 వరకు తెలంగాణ రాష్ట్రం చీకటిలో ముక్కుందని పోరాటానికి స్ఫూర్తి తెలంగాణ గడ్డ అని అటువంటి గడ్డపై ఉన్న జనసైనికులు అందరూ పార్టీ విస్తరణ కోసం అహర్నిశలు పాటుపడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి శంకర్ గౌడ్ పార్టీ పద్ధతిలో సాగర్ తెలంగాణ రాష్ట్ర వివిధ జిల్లాల జనసేన నాయకులు నిజామాబాద్ జిల్లా ఇన్చార్జి సంతోష్,నక్క మల్లేష్,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు పవన్,తిరుమల తిరుపతి దేవస్థానం డైరెక్టర్ మహేందర్ రెడ్డి,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు.వేములవాడ నుండి కొండగట్టు వరకు రోడ్డు కిరువైపులా భారీ కటౌట్లు అభిమానులు ఏర్పాటు చేశారు.జగిత్యాల నుండి కొండగట్టు వరకు జగిత్యాల అభిమానులు భారీ ఫ్లెక్సీలు



ఏర్పాటు చేసి అభిమాన నాయకునికి స్వాగతం పలికే పూల వర్షం కురిపించారు. నల్గొండ జిల్లా నాయకులు క్రేన్ తో భారీ గజమాలతో పవన్ కళ్యాణ్ కు సత్కారం చేశారు.

## అక్షరజ్ఞానం లేని మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

ఆదిల్ పేట గ్రామ సర్పంచ్ నెందుగురి పున్నం



**మందమర్రి,జనవరి03(సూర్యరేఖ)** అక్షరజ్ఞానం లేని మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఆదిల్ పేట గ్రామ సర్పంచ్ నెందుగురి పున్నం అన్నారు.మండలంలోని ఆదిల్ పేట గ్రామపంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో శనివారం చదువుల తల్లి సావిత్రి బాయిపూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నెందుగురి పున్నం, గ్రామ ఉపసర్పంచ్ కొత్రంగి రాజన్న,మాల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్రంగి రామచందర్ లు పాల్గొని సావిత్రి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ కుల,మత,లింగ భేదాలను త్రోసిపుచ్చి సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.సావిత్రి బాయి పూలే కృషి వల్ల నేటితరం మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తున్నారని తెలిపారు.సావిత్రి బాయి భర్త జ్యోతి బాపూలే వద్ద చదువు నేర్చుకుని ఎన్నో అవమానాలను చీత్కారాలను భరిస్తూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా బాధ్యతలు చేపట్టి మహిళల విద్య అభివృద్ధికి ఆమె చేసిన సేవలు అభినందనీయ మన్నారు.సావిత్రి బాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం గర్వకారణమన్నారు.ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కొత్రంగి లిఖిత, అదే రాధభాయి,మాలీ సంఘం నాయకులు కొత్రంగి పున్నం,రవీందర్,భీమ్ రావ్, శ్రీనివాస్,ముక్తేశ్వర్,అదే రమేష్, నాంపల్లి దేవేందర్, పాగిడి మల్లయ్య,నర్సింగోజి మారుతి,తైదల జంపన్న గ్రామస్థులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలి..

మండల విద్యాధికారి ఉమారాణి



**కొల్చారం,జనవరి03(సూర్యరేఖ)** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని కొల్చారం మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాల నందు నిర్వహించిన కార్యక్రమంలో మండల విద్యాధికారి ఉమారాణి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే మహిళా విద్యాభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయ మని,ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని తెలిపారు. విద్య ద్వారా సమాజంలో సమానత్వం,చైతన్యం సాధ్యమవుతుందని పేర్కొంటూ,సావిత్రిబాయి పూలే అడుగుజాడల్లో నడుస్తూ జ్ఞానజ్యోతులను వెలిగిస్తున్న మహిళా ఉపాధ్యాయులందరికీ మహిళా ఉపాధ్యాయుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్న, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు మండల వనరుల కేంద్రం సిబ్బంది,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పుల్లయ్య బంజారులో ఘనంగా మట్టా దయానంద జన్మదిన వేడుకలు



**ఖమ్మం,జనవరి03(సూర్యరేఖ):** కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర గ్రామంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్దబోయిన నరసింహారావు,సాయిల ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి బాణాసంచాతో పుల్లయ్య బంజర్ మారుమోగేలా టపాసులు పేల్చి కేక్ కట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెద్ద బోయిన నరసింహారావు మాట్లాడుతూ..వచ్చే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ తరఫున సత్తుపల్లి ఎమ్మెల్యే మట్ట రాఘమయి ఏ వ్యక్తిని సూచించిన కాంగ్రెస్ పార్టీ నుండి మున్సిపల్ కౌన్సిలర్ ను గెలిపించుకొని సత్తుపల్లి ఎమ్మెల్యేకు బహుమా నంగా అందజేయాలని ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు తెలియజేశారు తదుపరి మిఠాయి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు మాడిశెట్టి శ్రీనివాసరావు,రంగు లక్ష్మణరావు,జక్కు కృష్ణయ్య,కృష్ణం శెట్టి కొండలు,పెద్ద బోయిన వెంకటేశ్వరరావు,బుర్రి కనకయ్య,అబ్బూరి శ్రీధర్,మహిళలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలోని ఇండ్లకు వెంటనే పట్టాలిచ్చి యాజమాన్య హక్కుకల్పించాలి

యంసిపిఐ(యు)పార్టీ డిమాండ్

**బెల్లంపల్లి,జనవర03(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద యంసిపిఐ (యు)పార్టీ ఆధ్వర్యంలో బెల్లంపల్లిలోని ఇండ్లకు వెంటనే పట్టాలు జారీ చేసి యాజమాన్య హక్కు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్,జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్,పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్ నాయకత్వం వహించారు. నిరసనలో భాగంగా పార్టీ నాయకులు కళ్లకు నల్ల గుడ్డలు కట్టుకొని తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత ప్రభుత్వం జీవో ఎంఎస్ నంబర్ 76ను తీసుకువచ్చి 100 గజాలలోపు ఉన్న వారికి ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు ఇచ్చిందని తెలిపారు. అలాగే100 గజాలకుపైగా ఉన్న వారు గజానికి కొంత మొత్తాన్ని బ్యాంకుల ద్వారా చలాన్ల రూపంలో చెల్లించి ఎమ్మార్వో కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని సూచించడంతో,బెల్లంపల్లి ప్రజలు తమ ఏళ్ల నాటి కల నెరవేరుతుందన్న ఆశతో అప్పులు చేసి మరీ చలాన్లు కట్టి దరఖాస్తులు అందజేశారని చెప్పారు. ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ ఇప్పటివరకు బెల్లంపల్లిలోని ఇండ్లకు పట్టాలు ఇవ్వకపోవడం,యాజమాన్య




హక్కు కల్పించకపోవడం తీవ్ర ఆవేదన కలిగించే విషయమని పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో వేలాది చలాన్లు,దరఖాస్తులు మూలకు పడి ఉండటంతో ప్రజలు చెల్లించిన డబ్బులు చెల్లుబాటు అవుతాయా లేదా అన్న ఆందోళనలో ఉన్నారని తెలిపారు. వేల రూపాయలు చెల్లించిన కుటుంబాల పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని అన్నారు. ఇప్పటివరకు అనేకసార్లు యంసిపిఐ(యు)పార్టీ ఆధ్వర్యంలో అధికారులకు, ఎమ్మెల్యేకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ ఎలాంటి ఫలితం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే స్థానికంగా అందుబాటులో లేకపోవడమే దీనికి ప్రధాన కారణమని ఆరోపించారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే స్పందించి బెల్లంపల్లి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చాలని,వెంటనే ఇండ్లకు పట్టాలు జారీ చేసి యాజమాన్య హక్కుకల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలందరిని కలుపుకొని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యంసిపిఐ (యు) పార్టీ నాయకులు రాజశేఖర్, వంశీ శ్రీనివాస్ అంబాల రాజన్న,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హమాలీలకు అన్నదానం వితరణ కార్యక్రమం..



**నిజాంపేట,జనవరి3(సూర్యరేఖ)** మండల కేంద్రంలో శనివారం రామాయంపేట, నిజాంపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఫాస్ట్ గవర్నర్ విపిచారీ,బర్త్డేజనవరి1న ఉన్నందున్న ప్రస్తుత గవర్నర్ అమర్నాథ్ ఆదేశాల మేరకు హ్యాంగర్ రిలీఫ్ వీక్ సందర్భంగా అన్నదానాన్ని హమాలీ సంఘ సభ్యులకు ప్యాకెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో రామాయంపేట క్లబ్ సభ్యులు లయన్స్ క్లబ్ సభ్యులు చీకోటి వెంకటేశం, అజ్గర్,నాయిని వెంకటేశం,బట్ట మహేష్,భానుప్రకాష్ రెడ్డి,ఆముద రాజు, పి.సిద్ధిరాంరెడ్డి,ఉన్నారు.

## తాహసిల్దార్ ను సన్మానించిన నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం..



**నిజాంపేట,జనవరి03(సూర్యరేఖ)**మండల పరిధిలోని రజాక్ పల్లి గ్రామ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కనకరాజు,తోటి పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం మండల తహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,లను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలను పరిష్కార దిశగా కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, వార్డు మెంబర్ కనకవ్వ బిక్షపతి,చంద్రకళ స్వామి,మాజీ సర్పంచ్ నారాగౌడ్,మాజీ ఉపసర్పంచ్ కనకరాజు, జీడి నారగౌడ్,నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.ఎస్.ఎస్.ప్రత్యేక శీతాకాలం శిబిరం ఏడవ రోజు ముగింపు

**ఖమ్మం,జనవరి 03(సూర్యరేఖ)**కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.సి.సి శీతాకాల శిబిరం ముగిసింది. ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక శిబిరంలో ఏడు రోజులు గ్రామస్తులతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ప్రత్యేక శిబిరంలో భాగంగా ఏడవ రోజు పిఓ,బి.వీరభద్రరావు ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దల సమక్షంలో ఎన్.ఎస్. ఎస్ వారి అనుభవలలో గ్రామస్తులతో పంచుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ...మా గ్రామంలో ఈ విద్యార్థులు చేసిన పనులు అవగాహన కార్యక్రమాలు సర్వేలు,ఇంటింటి సర్వే మాకు ఎంతో సంతృప్తిని కలిగించాయని గ్రామస్తులు తెలియజేశారు. ఎన్.ఎస్.ఎస్,పిఓబి. వీరభద్రం మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి విద్యార్థినీలు తమ పూర్తి సామర్థ్యంతో గ్రామములో ఉన్న సమస్యలను పరిష్కరించుటకు ముందుకు సాగిన తీరును చూసి గ్రామస్తుల అందరి చేత మన్నన పొందే విధంగా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తిచేశారని తెలిపారు. ఎన్.ఎస్.ఎస్,ప్రత్యేక శీతాకాలం శిబిరం ఏడవ రోజు ముగింపు సమావేశంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు




సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కె షకీలాభాను మాట్లాడుతూ. విద్యార్థులు పిఓని అభినందించి ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమం గురించి గొప్పగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.శ్రీనివాస రావు, కిరణ్,ప్రసన్న,వరలక్ష్మి శ్రీరాములు పుల్లా రావు, జ్యోతి కళావతి,రాజు నాగమణి రజిత,జ్యోతి రాజేష్ గ్రామ పెద్దలు యాలాద్రి,రామకృష్ణ, నారాయణ శ్రీనివాసరావు పాల్గొని ఎన్ఎస్ఎస్ వారు చేసిన పనులను వారిని అభినందించారు.

## పొగమంచుతో నిండిపోయిన భీమారం

మరో లంబసింగిగా మారిన గ్రామం..

**చెన్నూర్,జనవరి03(సూర్యరేఖ)** భీమారం గ్రామం శనివారం తెల్లవారుజామున దట్టమైన పొగమంచుతో పూర్తిగా కమ్ముకుంది. ఉదయం 5గంటల నుంచే గ్రామం మొత్తం తెల్లటి పొగమంచులో మునిగిపోయి. ఎదురుగా ఉన్న రోడ్లు, భవనాలు కనిపించని పరిస్థితి నెలకొంది. ఈ దృశ్యం చూసిన స్థానికులు భీమారాన్ని"మరో లంబసింగి"గా అభివర్ణిస్తున్నారు. ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. కేవలం 1015 మీటర్ల దూరం కూడా స్పష్టంగా కనిపించకపోవడంతో వాహనదారులు హెడ్‌లైట్లు వేసుకొని నెమ్మదిగా ప్రయాణించారు. ద్విచక్ర వాహనదారులు పాదచారులు అప్రమత్తంగా కదలాల్సిన పరిస్థితి ఏర్పడింది. పొగమంచు కారణంగా ఉదయం వేళల్లో చలి తీవ్రత కూడా పెరిగింది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు,వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



ముఖ్యంగా వృద్ధులు,చిన్నపిల్లలు చలి నుంచి రక్షణ కోసం జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. వాతావరణ మార్పులు,తేమ శాతం అధికంగా ఉండటంతోనే ఈపరిస్థితి ఏర్పడినట్లు నిపుణులు చెబుతున్నారు. రానున్న కొన్ని రోజులు కూడా ఇలాంటి పొగమంచు కొనసాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అత్యవసర అవసరం లేకపోతే ఉదయం వేళల్లో ప్రయాణాలు తగ్గించుకోవాలని,వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలని అధికారులు సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి..

2వ వార్డు సభ్యులు బల్ల అనిల్



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి03(సూర్యరేఖ)** నారాయణపేట మండలం,అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని అప్పిరెడ్డిపల్లి గ్రామం 2వ వార్డు మెంబర్ బల్ల అనిల్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ...పాఠశాల విద్యార్థులకు సరిపడ బాత్రూంలు,మరుగుదొడ్లు,మంచినీటి సౌకర్యం కల్పించాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు బొక్క నరసింహ,గోవింద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎస్ఐ కే.శ్వేత




**చెన్నూర్,జనవరి03(సూర్యరేఖ)**ఎల్ఐసి ఏజెంట్ రేశవేని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రూపొందించిన క్యాలెండర్‌ను స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కే.శ్వేత ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కే. శ్వేత మాట్లాడుతూ... సమాజంలో అవగాహన కల్పించే విధంగా క్యాలెండర్ రూపకల్పన చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఎల్ఐసి ప్రతినిధులు,స్థానిక ప్రముఖులు పాల్గొని రేశవేని శ్రీనివాస్ సేవలను ప్రశంసించారు. కార్యక్రమం సౌహార్ద వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.

## స్త్రీజాతి అభ్యున్నతి కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి03(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ డివిజన్ లోని శారధనగర్ సర్కిల్ వద్ద నున్నమహాత్మ జ్యోతీరావు పులే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బోడి అశోక్ కుమార్ యాదవ్ పాల్గొని సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే నిమ్మ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన జ్యోతీరావు పూలే భార్య అని రచయిత్రిగా నూతన వ్యవస్థ కోసం తన ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసిందని,పీడిత ప్రజల విముక్తి కోసం,ముఖ్యంగా స్త్రీ జాతి అభివృద్ధికి,అభ్యున్నతి కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి ఉపాధ్యాయిని అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సందేశ్ యాదవ్,రాధాకృష్ణ యాదవ్,నామా యాదగిరి,అక్కర శంకర్, గోదా మధుసూదన్ యాదవ్,ముఖేష్ సాగర్,రాజా జగదీష్,గోదా లక్ష్మీకాంత్ యాదవ్,జోన్నకుంటి మధుసూదన్,మనిష్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## దశదినకర్మకు ఆర్థిక సాయం అందించిన గ్రామ సర్పంచ్..



**నిజాంపేట,జనవరి03 (సూర్యరేఖ)** మండల కేంద్రానికి చెందిన బండారి రాజవ్వ ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గ్రామ సర్పంచ్ చలిమేటి నరేందర్ శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి దశదినకర్మకు రూ.5వేల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గేరిగంటి బాబు, వార్డు సభ్యులు గ్రామస్తులు పప్పుల సిద్ధరాంరెడ్డి,గరుగుల సుధాకర్, కొమ్మట సుధాకర్,ఆముదరాజు,విక్రమ్ కిషోర్ గౌడ్,బండారి కుమార్, తాడెం మల్లేశం,తదితరులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు





## పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**మంచిర్యాల,జనవరి03(సూర్యరేఖ)** భక్తుల సౌకర్యార్థం ఆలయ అభివృద్ధికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు.శనివారం జిల్లాలోని జైపూర్ మండలం వేలాలలో గల గట్టు మల్లన్నస్వామి ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, డి.సి.సి.అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, అధికారులతో కలిసి సందర్శించి మల్లన్న స్వామిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ...గట్టు మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. మల్లన్నస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్లు,ఆలయ ప్రాంగణంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని,ఈ క్రమంలో రహదారి ఏర్పాటుకు అవసరమైన అటవీశాఖ అనుమతుల ప్రక్రియ త్వరగా చేపట్టాలని అధికారులకు సూచించారు.ప్రతి పౌర్ణమికి గిరి ప్రదక్షిణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎం.పి. లాడ్స్ క్రింద నిధులు కేటాయించి ఆలయ పరిధిలో అభివృద్ధి చర్యలు చేపడతామని,జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉంటామని తెలిపారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉప తహసిల్దార్,సంబంధిత అధికారులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి




## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**చెన్నూర్,జనవరి03(సూర్యరేఖ)** ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థినీ,విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనం మెనూ అమలు,పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అవసరమైన త్రాగునీరు,విద్యుత్,విద్యార్థినీ,విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు,ప్రహరీగోడ ఇతర సదుపాయాలతో పాటు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందిస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించడం,నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. మధ్యాహ్న భోజనం తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని,తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.దేశంలోనే తొలి మహిళ ఉపాధ్యాయురాలిగా,సంఘ సంస్కర్తగా సావిత్రిబాయి అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.విద్య అజ్ఞానాన్ని దూరం చేస్తుందని తెలియజేస్తూ బాలిక విద్యను ప్రోత్సహించారని, మహిళల హక్కుల కోసం తన వంతు కృషి చేశారని తెలిపారు.మహనీయులను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధన దిశగా కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్తో పోగొట్టుకున్న ఫోన్ రికవరీ



**చెన్నూర్,జనవరి 03(సూర్యరేఖ)** భీమారం పోలీసులు సాంకేతికతను ఉపయోగించి పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ను బాధితుడికి అప్పగించారు. ఎస్సై శ్వేత తెలిపిన వివరాల ప్రకారం... నర్సింగాపూర్ గ్రామా నికి చెందిన తిరుపతి గత ఏడాది అక్టోబర్లో తన ఫోన్ పోగొట్టుకున్నాడు. పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి, ఫోన్ను స్వాధీనం చేసుకుని బాధితుడికి అందజేశారు. ఫోన్ పోతే వెంటనే ఫిర్యాదు చేయాలని ఎస్సై సూచించారు.

# స్త్రీజాతి అభ్యున్నతి కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి03(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గుడిమల్కాపూర్ డివిజన్ లోని శారధనగర్ సర్కిల్ వద్ద నున్న మహాత్మ జ్యోతీరావు పులే విగ్రహం వద్ద సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బోడి అశోక్ కుమార్ యాదవ్ పాల్గొని సావిత్రిబాయి పూలె చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన జ్యోతీరావు పూలే భార్య అని, రచయిత్రిగా,నూతన వ్యవస్థ కోసం తన ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమిష్టిగా పోరాటం చేసిందని,పీడిత ప్రజల విముక్తి కోసం,ముఖ్యంగా స్త్రీ జాతి అభివృద్ధికి,అభ్యున్నతి కోసం కృషి చేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి ఉపాధ్యాయిని అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సందేశ్ యాదవ్,రాధాకృష్ణ యాదవ్, నామా యాదగిరి,అక్కర శంకర్,గోదా మధు సూదన్ యాదవ్,ముఖేష్ సాగర్,రాజా జగదీష్, గోదా లక్ష్మీకాంత్ యాదవ్,జోన్నకుంటి మధు సూదన్,మనిష్ కుమార్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## ఎంపీ ఈటల రాజేందర్ కి దేవర శ్రీనివాస్ నూతన సమత్సర శుభాకాంక్షలు..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి03(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు,ఎంపీ మల్కాజిగిరి ఈటల రాజేందర్ ను నూతన సంవత్సరం పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ బృందంతో మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చము అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్బంగా దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ...నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాలు వెల్లివిరియాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## ఆటో డ్రైవర్ ల ముందస్తు అరెస్ట్..




**నిజాంపేట,జనవరి03(సూర్యరేఖ)**మండల కేంద్రంలో శనివారం ఉదయం ఆటో డ్రైవర్లను ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న సహాయాన్ని చేయాలని డిమాండ్ చేస్తూ చలో అసెంబ్లీ ముట్టడికి వెళుతున్న తరుణంలో పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరిగిందన్నారు.ఈ అక్రమ అరెస్ట్ లకు భయపడి లేదని ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కరించేంతవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు అబ్దుల్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ను కలిసిన పరమేశ్వర్రెడ్డి




**ఉప్పల్,జనవరి03(సూర్యరేఖ)**జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ను ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జీ మందుముల పరమేశ్వర్రెడ్డి కలిశారు.శనివారం పరమేశ్వర్రెడ్డి కమిషనర్ కర్ణన్ను కలిసి నూతన శుభాకాంక్షలు తెలిపారు.ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు కావాల్సిన నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్రెడ్డి కమిషనర్ కర్ణన్కు వినతిపత్రం అందచేశారు.పెండింగ్లో ఉన్న పనులను సైతం పూర్తి చేసేందుకు కూడా కావాల్సిన నిధులను వెంటనే మంజూరు చేయాలని కోరారు.

## సావిత్రి జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఆవిష్కరించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ



**బెల్లంపల్లి,జనవరి03(సూర్యరేఖ)** బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సావిత్రి జ్యోతిబాపూలే విగ్రహాన్ని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ ఘనంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబాపూలే,సావిత్రిబాయి పూలే దంపతుల సేవలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ... భారత సమాజంలో విద్యా విప్లవానికి నాంది పలికిన మహనీయులు జ్యోతిబాపూలే,సావిత్రిబాయి పూలే అని అన్నారు.మహిళా విద్య,దళితుల హక్కులు, సామాజిక సమానత్వం కోసం వారు చేసిన పోరాటం నేటి తరాలకు మార్గదర్శకమని పేర్కొన్నారు.వారి ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన అవసరం ఉందని సూచించారు. సామాజిక సమానత్వం,విద్యా అభివృద్ధి లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలని అన్నారు.కన్నెపల్లి ప్రాంత అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయిస్తామని తెలిపారు.అలాగే మాలే కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చే అంశాన్ని పార్లమెంట్లో ప్రస్తావించి న్యాయం జరిగేలా ప్రయత్నం చేస్తానని వెల్లడించారు.ప్రస్తుతం తెలంగాణలో మాలే కులం బీసీడీ జాబితాలో ఉండటం వల్ల రిజర్వేషన్లలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్లో మాలే కులం ఎస్టీ జాబితాలో ఉన్న విషయాన్ని గుర్తు చేస్తూ,తెలంగాణలోనూ అదే తరహా న్యాయం జరిగేలా కృషి చేస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక కలెక్టర్ దీపక్, ప్రజాప్రతినిధులు,మండల నాయకులు,సామాజిక కార్యకర్తలు విద్యార్థులు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే జయంతి నినాదాలతో ప్రాంతం మారుమోగింది.

# ఉప్పల్ మోటాటి రెడ్డి,మున్నూరుకాపు శ్మశాన వాటిక నూతన సేవా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక





**ఉప్పల్,జనవరి03(సూర్యరేఖ)** ఉప్పల్ మార్కెట్ ప్రాంతంలోని మోటాటి,మున్నూరుకాపు శ్మశాన వాటిక నిర్వహణకు సంబందించి నూతన కమిటీని శనివారం అందరు కుల బంధువుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఉప్పల్ లోని లక్ష్మారెడ్డికాలనీ కమ్యూనిటీహాల్ లో సౌహర్ధపూర్వక వాతావరణంలో సమావేశం నిర్వహించబడింది. సమావేశానికి సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై,పరస్పర అవగహనతో నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మేకల హనుమంత్ రెడ్డి,ఉపాధ్యక్షులుగా నయాబు వెంకటేష్,మేకల దయాసాగర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా గిరి రామకృష్ణ, కోశాధికారిగా గొనె ప్రభాకర్ రెడ్డి, ఇతర గౌరవ సలహాదారులు కార్యనిర్వాహక సభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సమావేశానికి హాజరైన ఇరు వర్గాల సభ్యులు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను హృదయపూర్వకంగా అభినందించారు.శ్మశాన వాటిక అభివృద్ధి,నిర్వహణను ఐక్యతతో, పారదర్శకంగా సమర్ధవంతంగా ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. నూతన కమిటీ ప్రజల సహకారంతో సేవభావంతో వచ్చే3 సంవత్సరాలు పనిచేస్తుందని ఆశాభావం వ్యక్తమైంది.నూతన కమిటీకి మొటాటిరెడ్డి మున్నూరుకుల ప్రతినిధులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## మహిళలు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి..

**జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను**



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి03(సూర్యరేఖ)** సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ప్రజావాణి హాల్ లో నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...మహిళలు సావిత్రిబాయి పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని వారు జీవితంలో ఎదుర్కొన్న ఒడిదుడుకులను,వాటన్నిటిని అధిగమించి తాను చదువుకోవడంతో పాటు మొదటిసారిగా సమాజంలో మహిళలు చదువుకోడానికి ప్రోత్సహించి పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.సావిత్రిబాయి పూలే జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని,వారి స్ఫూర్తితో మహిళలు ఉన్నత స్థాయికి చేరుకోవాలని,మహిళా సాధికారత దిశగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమశాఖ అధికారి అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్యశాఖ అధికారి రహమాన్,డీపీ ఆర్వో రషీద్,డీపీవో సుధాకర్ రెడ్డి,సీపీవో ఖగవాహన్, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు, వసతి గృహాల వార్డెన్లు,బీసీ సంక్షేమశాఖ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సావిత్రీబాయి పూలే సేవలు మరువలేనివి..



**బెల్లంపల్లి,జనవరి31(సూర్యరేఖ)** స్త్రీవిద్య కోసం ఎనలేని కృషి చేసిన సావిత్రీబాయి పూలే సేవలు చిరస్మరణీయమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అన్నారు. శనివారం కళాశాలలో సావిత్రీబాయిపూలే జయంతి వేడుకలను నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాల వేసి సేవలను కొనియాడారు. మహిళా విద్యకు ఆమె చేసిన కృషి వల్లనే నేడు ఆడపిల్లలకు విద్య అందుబాటులో ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ధన్వాడలో జాతీయ మహిళా ఉపాధ్యాయ మహోత్సవం




**ధన్వాడ,జనవరి03(సూర్యరేఖ)**ధన్వాడ మండల కేంద్రంలో బాలుర ఉన్నత పాఠశాల ధన్వాడలో మహాత్మాజ్యోతిరావు పూలే విద్య అభివృద్ధి సేవ సంఘం అధ్యక్షులు నీరటి రాఘవేందర్ నాయుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జడల బాల్ రాజ్,ల అధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ధన్వాడ సర్పంచ్ పి.జ్యోతి రామచంద్రయ్య మాట్లాడుతూ.. సావిత్రిబాయి సేవలను కొనియాడారు.భవిష్యత్ తరంలో ఆమె ఆశయాలను కొనసాగించాలని విద్యార్థులకు తెలిపారు.ఈ సందర్భంగా గాయత్రి మండల విద్యాధికారి ధన్వాడ మాట్లాడుతూ.. మహిళలకు విద్యను అందించిన సరస్వతీమాత,సామాజిక విప్లవానికి పునాది వేసిన విప్లవ పోరాట యోధురాలు. నవభారత నిర్మాణానికి నాంది పలికిన సామాజిక సంఘ సంస్కర్త అణగారిన వర్గాల విముక్తి కోసం పోరాటం చేసిన మహనీయురాలు,భారత దేశ చరిత్రలో కుల నిర్మూలన కోసం రాజీలేని పోరాటం చేసిన యోధురాలు, సామాజిక అసమానతలను, రూపుమాపటం కోసం నిరంతరం ఉద్యమాలు చేసి భర్త అడుగుజాడలలో నడిచిన మహనీయురాలని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి యం.గాయత్రీ,ఉప సర్పంచ్ పూజారి నర్సింలు,ప్రధానోపాధ్యాయులు ప్రదీప్ కుమార్, శోభారాణి,పి.రామచంద్రయ్య,రాఘవేందర్ రెడ్డి, జయప్రకాష్,ఇర్ఫాన్ జుట్ల సుదర్శన్ గౌడ్,విష్ణువర్ధన్ రెడ్డి,కావలి రవికుమార్,కురుమూర్తియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలు..




**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి03 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,మరికల్ మండలంలోని ఎంపీ పీఎస్ మరికల్ పాఠశాలలో సావిత్రి బాయిపూలే జయంతి సందర్భంగా ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవంజరుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రధానో పాధ్యా యులు రాంరెడ్డి మాట్లాడుతూ...మహిళలకు స్వేచ్ఛను ఇచ్చిన ఘనత సావిత్రిబాయి పూలేది. వారు ఎన్నో అవమానాలకు ఓర్చి అట్టడుగు వర్గాల మహిళలకు చదువు,సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో,ఆనాటి సమాజపు కట్టు బాట్లను ధిక్కరించి భారత దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి పునాదులు వేశారు.ఆరోజు ఆమెముందడుగు వేయడం వల్లనే ఈ రోజు సమానత్వంతో మహిళలు అన్నిరంగాలలో ముందున్నారని కొనియాడారు.వారి స్ఫూర్తితోనే నేటి ఉపాధ్యాయులు ముందుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సత్యలక్ష్మి,సంతోష చైతన్య చంద్రశేఖర్ మండల సమన్వయ కర్త ప్రవీణ్, సిఆర్ పి శివకుమార్ పాల్గొన్నారు.

# బీసీ ఐఖ్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి03(సూర్యరేఖ)** బీసీ ఐఖ్యవేదిక అధ్యక్షులు కొల్లూరి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో శారధనగర్ సర్కిల్ వద్ద గల మహాత్మ జ్యోతీరావు పులే విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రాజేందర్ యాదవ్,అతిథులుగా కాంటెస్ట్ కార్పొరేటరు వేణుగౌడ్,బీజేపీ నేత డిజవర సింగ్ పాల్గొని సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. 42శాతం రిజర్ వేషన్లు అమలు కావాల్సిన ఉన్నదని,మున్సిపల్ ఎన్నికలలో బీసీలు అన్ని స్థాయిలో పోటీ చేయాలని కోరుతూ బీసీ ఐక్య వేదికతరఫున విజ్ఞప్తి చేయడం జరిగింది. సావిత్రిబాయి జయంతిని టీచర్స్ డేగా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ ఐక్యవేదిక కార్యవర్గం మల్లికార్జున్ శంకర్ వెంకటేష్ పురుషోత్తంసింగ్ నర్సిగ్ దాస్, నర్సింగ్ రావు రగ్రెజ్,జింక కృష్ణ ఆమంచి రాకేష,యశ్వత్ చారి,దేవేందర్ చారి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించిన కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్

**ప్రాథమిక పాఠశాలకు రూ.2 లక్షలతో మౌలిక వసతులు కల్పించిన టీమ్ ఇంజనీర్స్ అధినేత ఎల్వీరెడ్డి**



**ఉప్పల్,జనవరి03 (సూర్యరేఖ)** మొట్ట మొదటి భారత మహిళ ఉపాధ్యాయురాలు,చదువులతల్లి క్రాంతిజ్యోతి, సావిత్రిబాయిపూలే జయంతి సంధర్భంగా హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ వెంకట్ రెడ్డినగర్ లోని ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా టీమ్ ఇంజనీర్స్ అధినేత ఎల్విరెడ్డి ఆధ్వర్యంలో టీమ్ ఇంజనీర్స్ కంపెనీ సిఎస్ఆర్ నిధులు సుమారు రెండు లక్షలతో ప్రాథమిక పాఠశాలలో పిల్లలకి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశారు.స్కూల్ ఫర్నిచర్ వాటర్ ట్యాంక్ వాష్ బేసిన్,టాయిలెట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కార్పోరేటర్ ఎల్వీరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మైకెల్ రెడ్డి, జానీబాష,అనూష,బిజెపి నాయకులు తిండేరు హనుమంతారావు,సంజయ్ పటేల్ వెంకట్ రెడ్డినగర్ అధ్యక్షుడు గడ్డం సాయికిరణ్ డాక్టర్ బి.వి.చారి,చెల్లోజు ఎల్లాచారి పీసరి శంకర్ ఆవుల సుధాకర్ నరేందర్ రాజు,ధారం వెంకటేష్ పుచ్చుల అశోక్ జి.హరిబాబు అన్నం రాఘవరెడ్డి రంగారెడ్డి,గణేష్,తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి 2వ ఇంటర్ స్కూల్ గర్ల్స్ కబడ్డీ పోటీల్లో జియాగూడ దిశ్లోక బాలికలు మొదటి స్థానం




**నాంపల్లి,హైదరాబాద్,జనవరి03(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ప్రాంతంలో గల దిశ్లోక ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో హైదరాబాద్ జిల్లా జ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని 2వ ఇంటర్ స్కూల్ గర్ల్స్ కబడ్డీ ఛాంపియన్‌షిప్ 2026 పోటీలను ఘనంగా నిర్వహించారు.ఈ పోటీల్లో శ్లోక జియాగూడ కృష్ణవేణి,పురానాపూల్ శ్లోక,ఇంద్రాణి పాఠశాల,గుడిమల్కాపూర్ శ్లోక రహీంపుర శ్లోక పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జియాగూడ దిశ్లోక ఉన్నత పాఠశాల డైరేక్టర్,ప్రిన్సిపల్ నాగేశ్వర్రావు పాల్గొని ప్రారంభించారు.హోరాహోరీ పోరులో జియాగూడ శ్లోక బాలికల జట్టు విజయం సాధించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలేను కేంద్ర ప్రభుత్వం గుర్తించి,సావిత్రిబాయిపూలే జయంతిని కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరేక్టర్లు ఎం.తిరుమలరావు,ఎస్.రతన్ ప్రకాష్ జైస్వాల్ బి.అన్వేష్,వైస్ ప్రిన్సిపాల్ వి.అమిత కోఆర్డినేటర్ మాలతి తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఏసుప్రభు ఆశీస్సులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బనాల గీతాప్రవీణ్ ముదిరాజ్,లపై ఉండాలి..

**చిలుకానగర్ పాస్టర్స్**



**ఉప్పల్,జనవరి03(సూర్యరేఖ)**నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ వివిధ చర్చల పాస్టర్లు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజు,కార్పొరేటర్ గీతాప్రవీణ్,లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కార్పొరేటర్ కార్యాలయంలో పాస్టర్లు అందరూ కలిసి ప్రేయర్ చేసి ఆప్రభు ఆశీస్సులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్,లపై ఉండాలని ప్రత్యేక ప్రార్థన చేసి శాలువాతో సత్కరించి,కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాస్టర్లు అందరూ కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం ఎంతో దయాహృదయంతో పాస్టర్ లందరికీ నూతన దుస్తులు క్రిస్మస్ గిఫ్టులు పంపిణీ చేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతూ ఆ ఏసుప్రభు ఆశీస్సులు వారిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చిల్కానగర్ డివిజన్ పాస్టర్స్ గోనె ఫిలిప్స్,జెరూసలెం మత్తయ్య, మనోహర్,జాకోబ్ రాజు,నటానియల్,ఇమాన్యుల్, తేజుమై తదితరులు పాల్గొన్నారు.

# చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగించాలి







**రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య..**

**నిజాంపేట,జనవరి3(సూర్యరేఖ)**మండల కేంద్రం లోని వంజరి సంఘంలో శనివారం నూతన ఎస్సీ,ఎస్టీ సర్పంచుల సన్మాన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్యఅతిథిగా హాజరై చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ...మొట్టమొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఎన్నో అవమానాలను ఎదుర్కొని ప్రపంచ దేశాలలో పేరు పొందిన మహిళ సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఆమె చేసిన త్యాగాల ఫలితమే మహిళలకు గుర్తింపు లభించిందన్నారు.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురువు బాపు జ్యోతిరావు పూలే అని ఎస్సీలంతా తల ఎత్తుకుని తిరుగుతు న్నామంటే అంబేద్కర్ పుణ్యమే అన్నారు.ఇంత జరుగుతున్నా అక్కడక్కడ ఎస్సీలపై దాడులు జరుగుతున్నాయని అలా జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒకరిపై ఉందన్నారు.దేశంలో అందరము కులాలకు అతీతంగా కలిసి మెలిసి ఉన్నట్లయితే మహనీయుల ఆశయాలను కొనసాగించే వారిని అవుతామని పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ సర్పంచులను అయన శాలువాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రాజేష్, డిఎస్ డిఓ సింధు,ఏఎస్ఓ లింగేశ్వర్,హాస్టల్ వార్డెన్ శ్రీనివాస్,టీవీఎస్ జిల్లా అధ్యక్షులు సంజీవ్,మాల మహానాడు స్టేట్ వి.ప్రెసిడెంట్ సామల అశోక్,డివిఎఫ్ మండల అధ్యక్షులు చంద్రం,కార్యదర్శి నరేష్,బైండ్ల నందు శ్రీనివాస్ నాయక్,వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ ఇందిరానగర్ కాలనీలో పర్యటించిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెహమ్మద్ రఫీక్





**ఉప్పల్,జనవరి03(సూర్యరేఖ)** రెహమాన్య మజీద్ కమిటీ ఆహ్వానం మేరకు ఇందిరా నగర్ లో ప్రజల వద్దకు పాలనలో భాగంగా శనివారం రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్,విద్యుత్ లైన్ ఇన్స్పెక్టర్ సారయ్య, విద్యుత్ సిబ్బంది,తో కలిసి విస్తృతంగా పర్యటించా రు.ప్రజల వద్దకు పాలన కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వమైన ఆదరణ లభించింది. కాలనీ ప్రజలు,తమ కష్టసుఖాలను మాతో పంచుకు న్నారు.మజీద్ కమిటీ సభ్యులు పలు ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వచ్చేనెల ఫిబ్రవరిలో పవిత్ర రంజాన్ మాసం ప్రారంభంకనుక ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ తీగలు మార్చాలని,రోడ్ త్వరగా వేయాలని మంచినీటి సమస్య తీర్చాలని,దోమల బారి నుండి, అంటునాదులు నుండి కాపాడాలని,ప్రతిరోజు దోమల స్ప్రే చేయించాలని కోరారు.ఈ సందర్భంగా మహమ్మ ద్ రఫీక్ మాట్లాడుతూ. సమస్యలన్నిటిని ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సంబంధిత అధికారులతో చర్చించి ఈ సమస్యలన్నింటిని శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని మజీద్ కమిటీ సభ్యులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి మహమ్మద్ తోఫిక్,ఇందిరానగర్ రహిమానియా మజీద్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ఫరీద్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అన్వార్,మహమ్మద్ చాంద్, సత్తార్ బాయ్, మహమ్మద్ జెక్రియ మహమ్మద్ ఖదీర్, మహమ్మద్ మోసిన్,మహమ్మద్ మతిన్ షకీల్ మామ షఫీ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు పుస సత్తయ్య బెస్త,భాస్కర్ గాయత్రిగౌడ్ సునీతయాదవ్, బెస్ట్ అశోక్ లఘుసాని శ్రీనివాస్ గౌడ్,నరసింహ మహమ్మద్ నయీమ్,బుగ్గపాటి పరమేష్,సూరి ఐకాన్ మధు,స్వామిసాయి తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి శత వార్షికోత్సవం సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరం







**రామాయంపేట,జనవరి03(సూర్యరేఖ)**ఓం "శ్రీ సాయిరాం"భగవాన్ శ్రీసత్యసాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో,శత వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీసత్యసాయి సేవ సమితి రామాయంపేట ఆధ్వర్యంలో శనివారం రామాయంపేట గర్ల్స్ హైస్కూల్‌లో ఉచిత దంత వైద్య శిబిరాన్ని నిర్వహించారు.మెదక్ జిల్లా మహిళా యూత్ కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో పేరుగాంచిన మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ సహకారంతో ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు ఈ శిబిరం కొనసాగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉమాదేవి ఆధ్వర్యంలో ఐదుగురు మహిళా డాక్టర్లు,ఇద్దరు పురుష డాక్టర్లు,నర్సింగ్ సిబ్బంది పాల్గొని బాలికలకు దంత సంరక్షణపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి చికిత్సలు,వైద్య సలహాలు అందించారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలు మరియు చాకలివాడి ప్రాథమిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు మొత్తం 306 మంది ఈ శిబిరంలో వైద్య సేవలు పొందారు. ఇందులో 58 మంది బాలురు,248 మంది బాలికలు ఉన్నారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు శ్రీసిరిగ ప్రభాకర్ ఉదయం10 గంటలకు కార్యక్రమాన్ని ప్రారంభించి,సత్యసాయి సేవాసంస్థల ద్వారా జరుగుతున్న సేవా కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. రామాయంపేట సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఆదర్శంగా కొనసాగుతున్నాయని ప్రశంసించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రామా,విద్యార్థులకు శిబిరంపై అవగాహన కల్పించగా కార్యక్రమం విజయవంతానికి



సహకరించిన డైరెక్టర్లు,డాక్టర్లు, సిబ్బందికి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తూ శాలువాలతో సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సదాసాయి సేవలో నిమగ్నమైన యూత్ కోఆర్డినేటర్ పైడి స్నేహిత,రామాయంపేట కన్వీనర్ వై. శంకరయ్యతో పాటు సమితి సభ్యులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా సన్మానం..



**నారాయణపేటజిల్లా ప్రతినిధి,జనవరి03 (సూర్యరేఖ)** నారాయణపేట మండలం,జాజాపూర్ గ్రామం పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో చివరి రోజైన శనివారం మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంలో భాగంగా మరికల్ మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఎలిగండ్ల ఉపాధ్యాయురాలు బి.కళ్యాణి ఎస్జిటిని ఉత్తమ ఉపాధ్యాయురాలు గా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రణయ్,జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు, జిల్లా సైన్స్ ఫారం అధ్యక్షులు భానుసార్,మరికల్ మండల విద్యాధికారిమిర్జా కలీముల్ల,వివిధ మండలాల మండల విద్యాధికారులు,ఉపాధ్యాయ యూనియన్ అధ్యక్షులు కార్యదర్శులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## గ్రామ పంచాయితీ భవనానికి 4గుంటల భూమి రిజిస్ట్రేషన్



**చెన్నూర్,జనవరి 03(సూర్యరేఖ)** పోలంపల్లి గ్రామపంచాయతీలో గ్రామపంచాయతీ భవనానికి సర్పంచ్ దర్శనాల ప్రమీల రమేష్ బ్రదర్స్ నాలుగు గంటల భూమి రిజిస్ట్రేషన్ చేసి గ్రామపంచాయతీ కార్యదర్శికి రిజిస్ట్రేషన్ పత్రంను అందజేశారు.ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ...దర్శనాల కుటుంబానికి పోలంపల్లి గ్రామపంచాయతీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతూ సర్పంచ్ దర్శనాల ప్రమీల రమేష్ మరియు వారి బ్రదర్స్ సహకారంతో శనివారం గ్రామపంచాయతీ భవనానికి భూమి కేటాయించడం హర్షించదగ్గ విషయమని అలాగే మండలంలోని ప్రజలకు నిత్యం సేవలందిస్తూ ఉన్నారు అని వారికి వారి కుటుంబానికి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కామర నరేందర్,వార్డ్ సభ్యులు,ఎంసి నాగరాజు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో వాహన దారులకు,రహదారిని బంధనలపై అవగాహన..

**టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు**




**నారాయణపేట జిల్లాప్రతినిధి,జనవరి03 (సూర్యరేఖ)** జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా శనివారం నారాయణపేట పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమాన్ని టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవిఐ) బోధిశ్రీ, ఏఎంబిఐ సాయి తేజరెడ్డి,ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు,లతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు రహదారి భద్రతని బంధనలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత,హెల్మెట్ ధరించడం వల్ల కలిగే రక్షణ,మద్యం సేవించి వాహనాలు నడపరాదని,మైనర్ డ్రైవింగ్ చేయరాదని,త్రిబుల్ రైడింగ్ చేయరాదని,రాష్ డ్రైవింగ్ చేయరాదని వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు.ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వేగ నియంత్రణ పాటించాలని సూచించారు.హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తున్న వాహనదా రులను గుర్తించిగులాబీ పూలు అందజేసి సత్కరించడం ద్వారా ప్రోత్సహించారు.ఈ కార్యక్రమం వాహనదారుల్లో సానుకూల స్పందనను కలిగించింది.అలాగే,రహదారి ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలంటూ వాహన దారులతో రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెరిగి ప్రమాదాలు తగ్గే దిశగాసహకారం అందుతుందని అధికారులు తెలిపారు.

# జ్యోతిరావు పూలే సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి




**ఉప్పల్,జనవరి03(సూర్యరేఖ)**రామంతపూర్ జ్యోతిరావు పూలే సేవా సంఘం అధ్యక్షులు బుర్ర మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో శనివారం సావిత్రి బై పూలే జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయలత ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు జి.రేణుకలను సేవా సంఘం అధ్యక్షులు మహేందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలె భారత దేశంలోని మొదటి మహిళా ఉపాధ్యాయురాలు ఎన్నో అవమానాలను అధిగమించి,మహిళలు, దళితులు విద్య పొందకూడదనే అంద సంప్రదాయాలను ధైర్యంగా ఎదురించారని తెలిపారు. రామంతపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులు పదవి విరమణ పొందారని ఉపాధ్యాయులకు విద్యార్థులకు పాఠ్యాంశాలు సరిగా జరగడం లేదని ఎవరైనా పదవి విరమణ పొందిన ఉపాధ్యాయులు కానీ చేయాలని సంకల్పిస్తే తమను సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ చైర్మన్ దీటి మల్లయ్య, ముత్తినేని జగదీష్,బి.నరసింహ కే.లక్ష్మణ్,ఎస్. మల్లేష్ యాదవ్,అలివేలు, జి.సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై దృష్టి పెట్టాలి





ఎంపీ గడ్డ వంశీకృష్ణ

**బెల్లంపల్లి,జనవరి03(సూర్యరేఖ)** చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి పెట్టాల్సి యువతకు ఉన్న అవసరం గురించి పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ ఉద్దేశపూర్వకంగా మాటించారు. యువత చెడు వ్యసనాలకు లోకుండా ఆరోగ్యకరమైన మార్గాల్లో పాల్గొనాలంటే క్రీడల ప్రాధాన్యత మరింత పెంచుకోవాలి అనేదే ఆయన ప్రధాన సందేశంగా నిలిచింది.బెల్లంపల్లి ఏఎంసీ గ్రౌండ్‌లో నిర్వహించనున్న మెగా టీ10లీగ్ క్రికెట్ టోర్నీలోగోని ఎంపీ గడ్డ వంశీకృష్ణ అధికారికంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...క్రీడలు శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక సామర్థ్యాన్ని నిర్మించడంలో కీలక పాత్రను పోషిస్తాయని పేర్కొన్నారు.ప్రాంత యువతలో క్రీడాభావం ఉన్న ప్రతిభను వెలికి తీసి,దాన్ని ఇంకా మెరుగుపరచడానికి ఇలాంటి టోర్నీలు దోహదపడుతాయని,నెలకొన్న సామాజిక సమస్యలను క్రీడలు తొలగించడంలో సహాయపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,పాల్గొన్నారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.క్రీడలు కేవలం గేమ్స్ మాత్రమే కానని, ప్రతిభ,క్రమశిక్షణ,సామర్థ్యాలను పెంపొందించే ఒక శక్తివంతమైన మాధ్యమమని గుర్తుచేశారు.విద్య విద్యార్థుల క్రమం తప్పకుండా ప్రాధాన్యం ఇవ్వాలనే మాటతో పాటు సమయాన్ని క్రీడలంలో కూడా సమర్పిస్తూ సమతుల్యం పాటించాలని ఈ టోర్నీ ద్వారా యువతలో ఆరోగ్యకరమైన పోటీ భావన పెరుగుతుందన్నారు.క్రీడలు సమాజంలో అనేక సమస్యలకు ప్రతిఫలాన్నివ్వనున్నాయని, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు పెరగగా సామాజిక బాధ్యతను కూడా నేర్పుతాయని వివరించారు.ఈ కార్యక్రమం స్థానిక యువత, క్రీడాభిమానులతో పాటు అనేక అధికారులు పాల్గొనడంతో ఉద్ఘాటన వేడుక విజయవంతంగా ముగిసింది.

# ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



**మందమర్రి,జనవరి03(సూర్యరేఖ)** పట్టణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.స్థానిక సింగరేణి పాఠశాల ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం యూత్ అధ్యక్షులు ముడారపు శేఖర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిళ్ల శ్రీనివాస్,లు మాట్లాడుతూ...భర్త జ్యోతిరావు పూలే వెలిగించిన జ్ఞాన జ్యోతి సావిత్రిబాయి పూలే అని అన్నారు. దేశంలోనే మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయు రాలిగా బాధ్యతలు చేపట్టి,స్త్రీ విద్యా హక్కులకు కృషి చేసిందని వారి స్ఫూర్తితోనే ఈరోజు మహిళ లు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.పూలే దంపతుల ఆశయాలను కొనసాగిస్తూ బీసీల హక్కుల కోసం పోరాడుతామని,బీసీలకు విద్య ఉద్యోగ,ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు సాధించినప్పుడే వారి కల సాకారం అవుతుందని అన్నారు. ఏదైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీల హక్కుల కోసం అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తుందో అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా బీసీల హక్కుల కోసం వెనుకబడిన బీసీ వర్గాలకు రక్షణ కల్పిస్తూ తెలంగాణ రాష్ట్రంలో కూడా బీసీలకు అట్రాసిటీ చట్టాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా యూత్ ఉపాధ్యక్షులు రాయబారపు కిరణ్,తడిగొప్పుల రవిరాజా,మద్ది వేణుగోపాల్ గౌడ్, ఎండి కలీం, నల్లగొండ రమేష్ జె.సత్యనారాయణ, చింతల రమేష్ నాగరాజు అయాన్,వంశీ తదితరులు పాల్గొన్నారు.

# కంసాన్ పల్లిలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**ధన్వాడ,జనవరి03(సూర్యరేఖ)** సావిత్రి భాయ్ పూలే జయంతిని పురస్కరించుకుని ప్రాథమిక పాఠశాల కంసన్‌పల్లిలో జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు సావిత్రి భాయ్ పూలే జీవితచరిత్ర,ఆమె చేసిన సేవల గురించి ప్రసంగాలు చేయడంతో పాటు దేశభక్తి మరియు ప్రేరణాత్మక గీతాలను ఆలపించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి పాఠశాల ఉపాధ్యాయురాలు శ్వేత మాట్లాడుతూ...సావిత్రి భాయ్ పూలే తన జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను,ఆడపిల్లల విద్యాభివృద్ధి కోసం ఆమె చేసిన అపూర్వ కృషిని వివరించి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీబాలరాజు మాట్లాడుతూ... మహిళా ఉపాధ్యాయులు సమాజ అభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను కొనియాడారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులు, అంగన్ వాడీ ఉపాధ్యాయులకు సన్మానం చేసి వారి సేవలను గుర్తించారు.ఈ కార్యక్రమం అందరిలోనూ మహిళా ఉపాధ్యాయుల పట్ల గౌరవ భావాన్ని పెంపొందించింది.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి..



**చెన్నూర్,జనవరి03(సూర్యరేఖ)**భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఎంపీపీ ఎస్ఆర్ కెపల్లి భీమారం పాఠశాల యందు ఘనంగా నిర్వహించడం జరిగింది.చరిత్ర పుటలను గమనించిన మహనీయుల గురించి నేటితరానికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని,ఆడపిల్లల చదువుకి ఆనాడే బాటలు వేసిన సావిత్రిబాయి పూలే యొక్క జీవిత విశేషాలను,చేసిన సేవలను విద్యార్థులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దరిపెల్లి స్వరూప ఉపాధ్యాయుడు రంగు రవీంద్ర చారి,రేషవేణి శ్రీనివాస్,ఎల్ఐసి అడ్వైజర్ భీమారం సురేందర్ పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంజియు యూనివర్సిటీ రెజ్లింగ్ టీమ్



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి03(సూర్యరేఖ)**పంజాబ్‌మహోలీలోని చండిగర్ యూనివర్సిటీలో జనవరి 5 నుండి 9వరకు జరుగు జాతీయ స్థాయి అఖిల భారతీయ విశ్వ విద్యాలయాల రెస్లింగ్ ఛాంపియన్షిప్ టోర్నమెంట్లో పాల్గొనడానికి వెళుతున్న తరుణంలో సెక్రటరీ ఎంజియు యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డు డా.కె.హరీష్ కుమార్ చేతుల మీదుగా రెస్టులింగ్ క్రీడాకారులకు ట్రాక్ సూట్,షూస్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్బంగా వెళ్ళబోయే క్రీడాకారు లందరిని ఆశీర్వదించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా.యం.వెంకట రమణరెడ్డి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా.శ్రీనివాస్ రెడ్డి,డా. మురళి నాయక్,ఎంజియు యూనివర్సిటీ టీమ్ కోచ్ కట్ట శ్రీనివాస్, జాతీయ స్థాయికి ఎంపికైన మెన్ టీమ్ కోచ్,క్రీడాకారులు 79కేజీలకు కట్ట మని శంకర్,86కేజీలకు ఎండి.ఉజయర్,92కేజీలకు భానుప్రసాద్. 125కేజీలకు ఉదయ్ కిరణ్ విభాగాలలో ఎంపికైనారు.

## జోనల్ కమిషనర్ రాధిక గుప్తను కలిసిన ఉప్పల్ డివిజన్ బిజెపి నాయకులు-డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణిందర్





**ఉప్పల్,జనవరి03(సూర్యరేఖ)** ఉప్పల్ జోనల్ కమిషనర్ గా నియమితులైన రాధిక గుప్తని ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మారినేని ఫణీంద్ర ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి,ఉప్పల్ డివిజన్ బిజెపి నేతలు కలిసి సత్కరించారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మారినేని ఫణిందర్ రాధిక గుప్తకి భగవద్గీత బహుకరించారు.ఈ సందర్భంగా శిల్పా రెడ్డి మాట్లాడుతూ...జిహెచ్ఎంసి డిలిమిటేషన్ ప్రక్రియలో ఉప్పల్ డివిజన్ కు జరిగిన అన్యాయంపై ఉప్పల్ పట్ల చూపబడిన వివక్షపూరిత నిర్ణయంపై మరొకసారి పునరాలజించాలని అన్నారు.అలానే ఉప్పల్ జోన్ లో పలు సమస్యలపై వివరించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విఠల్రావు ముదిరాజు కోశాధికారి దువ్వల రమేష్, ఉపాధ్యక్షులు బసవరాజు,సీనియర్ నాయకులు చోలేటి బ్రహ్మచారి,శ్రీధర్ గుప్తా,తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మామిళ్ళ బాలరాజు,నరసింహ,అమరేందర్, గురువయ్య,యువ మోర్చా నాయకులు ఆడేపు రమేష్,సాయి వెంకట్ ముదిరాజ్,జయరాం, అభిరామ్ మహిళా మోర్చా నాయకురాలు కృష్ణవేణి, నాయకులు రామయ్య లక్ష్మణరావు,అనిల్ రాంబాబు,సునీల్ తదితరులు పాల్గొన్నారు

# రామయంపేట పట్టణంలో సావిత్రి బాయిపూలే 195వ జయంతి వేడుకలు

**రామాయంపేట,జనవరి3(సూర్యరేఖ)** రామయంపేటలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాత రావు,సావిత్రిబాయి పూలే సంఘం రాష్ట్ర కార్యదర్శి అశ్విని శ్రీనివాస్,అలాగే రమేష్ రెడ్డి,గజవాడ నాగరాజు,లు మాట్లాడుతూ. సావిత్రిబాయి పూలే విద్యావేత్త,మహిళల హక్కులను గుర్తించిన సంఘ సంస్కర్త అని అన్నారు.సావిత్రిబాయి పూలే తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో చదువుకొని మహిళలకు మద్దతుగా సామాజిక న్యాయం జరగాలంటూ కులమతాలకు అతీతంగా అందరూ సమాజంలో రాణించాలని నిరంతరం పోరాటం చేసిందని అన్నారు.అణగారిన వర్గాల బాలికల కోసం అనేక పాఠశా పాఠశాలలను నెలకొల్పిన గొప్ప మహనీయురాలని అన్నారు.అలాగే ఇక్కడి ప్రాంతంలో మహనీయుల విగ్రహాలను నెలకొల్పి ఈ మహనీయుల చేసిన గొప్ప పనులను ఇక్కడి



ప్రాంత ప్రజలకు తెలియజేసిన అశ్విని శ్రీనివాస్ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు దెమె యాదగిరి,సుందర్ సింగ్,విప్లవ కుమార్,దండు శివ,చింతల స్వామి,అబ్రమైన గంగారం,పాతూరి రాజు,సుంకోజు దామోదర్, ఎనిశెట్టి అశోక్,దాకి స్వామి,దేవుని సర్వయ్య, గణేష్,శంకర్ గౌడ్,తొనిగండ్ల శంకర్ శశికాంత్ పిట్ల శ్రీశైలం,మట్టి యాదగిరి,భూమా సిద్ధరాములు, తదితరులు పెద్ద ఎత్తున బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి..

**రాజేంద్రనగర్ సర్కిల్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు గుడిసె యాదయ్య**



**రాజేంద్రనగర్,జనవరి03(సూర్యరేఖ)** సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని రాజేంద్రనగర్ సర్కిల్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవ కమిటీ మాజీ అధ్యక్షులు గుడిసె యాదయ్య అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా గుడిసె యాదయ్య మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పంబాల రాజు,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు క్యాసారం శంకర్రావు మాదిగ,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు గౌడుగు సంజీవ,దళిత రత్న పత్యార నరసింహ, కృష్ణమాచారి,యాదయ్య,రాధాకృష్ణ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**నారాయణపేట జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్**

**నారాయణపేట,జనవరి03(సూర్యరేఖ):** తెలంగాణ ప్రభుత్వం మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా మైనారిటీల అభ్యున్నతి కోసం రెండు కొత్త పథకాలను మళ్ళీ ప్రారంభించిందని ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని నారాయణపేట జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎంఏ రషీద్ కోరారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన వితంతువులు,విడాకులు పొందినవారు అనాధలు,అవివాహిత మహిళలకు చిన్న వ్యాపారాల కోసం ఒక్కొక్కరికి రూ.50 వేల సాయం రేవంతన్నా కా సహారా మిస్కీన్ల కోసం ఫకీర్,దూదేకుల వర్గాలకు మోపెడ్ వాహనాల కోసం ఒక్కొక్కరికి రూ.లక్ష గ్రాంట్ ను కేటాయించడం జరిగిందన్నారు. కావున అర్హత కలిగిన మైనారిటీ మహిళలు, ఫకీర్,దుదేకుల వారు తమ దరఖాస్తులు ఆన్ లైన్ లో ఈ నెల 5 నుంచి 10 వ తేదీ వరకు ఉంటుందన్నారు .దరఖాస్తులు వెబ్ సైట్ ద్వారా సమర్పించాలని సూచించారు.ఈ సదవకాశాన్ని మైనారిటీ మహిళలు ఫకీర్,దుదేకుల వారు సద్వినియో గం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు మైనారిటీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి, (కలెక్టరేట్ కాంప్లెక్స్)ను సంప్రదించాలన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన నాచారం కార్పొరేటర్ శాంతిసాయి జన్ శేఖర్

**ఉప్పల్,జనవరి03(సూర్యరేఖ)** ముఖ్యమంత్రి సహాయనిధి లబ్దిదారులకు ఉప్పల్ ఎమ్మెల్యే అండగా నిలుస్తూ వారికి చెక్కులు మంజూరు చేస్తున్నారని నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ పేర్కొన్నారు.శనివారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ అంద జేశారు.రేఖకు రూ.60,వేలు,మేనకాకు రూ.28, 500లు,నసీమ బేగంకు రూ.10,500 తదితర లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.చెక్కులు మంజూరు చేయించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు.



ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సకాలంలో చెక్కులు మంజూరు మంజూరయ్యేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్**

**రాజేంద్రనగర్,జనవరి03(సూర్యరేఖ)** సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండుయాదవ్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సంద ర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు గోదా పాండు యాదవ్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించా రు.అందులో భాగంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ. సామాజిక సంస్కర్త,ఎందరో మహిళల జీవితాలలో అక్షర కాంతులు నింపిన తొలితరం



ఉపాధ్యాయిని,మాతృమూర్తి సావిత్రిబాయి అని వ్యాఖ్యానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఓబీసీ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ బొమ్ము రాజు నర్సింహ,జిల్లా ఐటిసెల్ కన్వీనర్ చెడం వెంకటరమణ కాలనీ వాసులు పవన్ యాదవ్,స్వామి,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.


## సావిత్రిబాయి పూలేకు నివాళులర్పించిన శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్,బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి,లు

**రాజేంద్రనగర్,జనవరి03(సూర్యరేఖ)** సావిత్రిభాయ్ పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్,బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఇంచార్జీ కార్తీక్ రెడ్డి,లు అన్నారు.సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సావిత్రిబాయి పూలే మొదటి మహిళా విద్యావేత్త అని,మహిళ చదువు అవసరాన్ని గుర్తించిన మహనీయురాలని కొనియాడారు.అలాంటి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు.ఈ కార్యక్రమంలో అత్తాపూర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ గౌడ్,ఖలీద్,రవీందర్ గౌడ్,రాజేంద్రనగర్ కాంగ్రెస్ నాయకులు పతియర నరసింహ,పంబాల రాజు, గౌడుగు సంజీవ రంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు నయీం బీజేపీ నాయకులు మల్లారెడ్డి కొమరయ్య మల్లేష్ యాదవ్,విజయ్,టీడీపీ రామేశ్వర్, బిఆర్ఎస్ నాయకులు ధర్మారెడ్డి,రజిని సాయి గౌడ్,పచ్చ



శ్రీనివాస్,నవీన్,రఘు ముదిరాజ్, సూర్యం,జ్యోతి రావు పులే కమిటీ మాజీ అధ్యక్షు లు కృష్ణమాచారి సత్యనారాయణ ముదిరాజ్,భంగి శ్రీను రఘుగౌడ్,కరణం యాదయ్యముదిరాజ్, డాక్టర్ రాములు అంజయ్య,రాధాకృష్ణ,ప్రస్తుత అధ్యక్షులు బండారి శంకర్,ప్రధాన కార్యదర్శి ముదుమాల శ్రీకాంత్,చెరుకుల రవి,బోయ రమేష్,బీసీ సంఘాల నాయకులు,దళిత సంఘాల నాయకులు అఖిల పక్ష పార్టీల నాయకులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇమంపురాలో ఘనంగా అయ్యప్పస్వామి మహాపడి పూజ..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి03(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ ఇమంపురాలో చిన్నారం ధనరాజ్,ఆదర్శ,సిద్దార్థ కన్యస్వామి ఎం.సత్యనారాయణ గురుస్వాముల ఆధ్వర్యంలో శనివారం ఉదయం శ్రీశ్రీ అయ్యప్పస్వామి పడి పూజ,మహాహారతి ఘనంగా నిర్వహించడం జెరిగింది.అనంతరం మహాఅన్నప్రసాద వితరణ నిర్వహించడం జెరిగింది.ఈ అయ్యప్పస్వామి పడి పూజ కార్యక్రమంలో ముఖ్యఅతిధులు గా పాల్గొన్న జీయగూడ ఇమంపురా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,జియాగూడ బీఆర్ఎస్ పార్టీప్రధాన కార్యదర్శి చాట్ల బాబు,నవ భారత సంఘం మాజీ ఉపాధ్యక్షులు అధ్యక్షులు కె.శ్రీకాంత్, లను శాలువాలు,పూలమాలలతో ఘనంగా సన్మానించారు.శ్రీ అయ్యప్ప స్వామి పడి పూజతో ఇమంపురా పరిసర ప్రాంతం పండుగ వాతావరణం నెలకొంది.ఈ కార్యక్రమంలో నవ భారత సంఘం కోశాధికారి ఎం.మహే ష్ బాబు,సంఘం ప్రతినిధులు వి.నర్సింగ్ రావు వి.ధనరాజ్,ఎం.శ్రీకృష్ణ, ఎం.దర్శన్,ఏ.గౌతమ్ ఎం.నరేష్ సి.ఆదర్శ,సి. సిద్దార్థ, నరేష్ గురుస్వామి బసవేశ్వరా గురుస్వామి కపిల్ గురుస్వామి భక్తులు తదితర సంఘం ప్రతినిధులు,స్థానిక మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్.ఐ.శ్వేతా చేతులమీదుగా ఇంటర్ స్కూల్ గర్ల్స్ కబడ్డీ పోటీలు ప్రారంభం..



**నాంపల్లి,హైదరాబాద్,జనవరి03(సూర్యరేఖ)** సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే యువ మంచ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే ఇంటర్ స్కూల్ కబడ్డీ గర్ల్స్ ఛాంపియన్షిప్ పోటీలను శ్లోకా స్కూల్ జియాగూడ ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కులసుంపురా పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.శ్వేత పాల్గొని ప్రారంభించారు.సావిత్రిబాయి పూలే ఇంటర్ స్కూల్ గర్ల్స్ కబడి ఛాంపియన్షిప్ జియాగూడ శ్లోక హైస్కూల్ స్కూల్ కైవాసం చేసుకుంది.రెండవ బహుమతి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ జియాగూడ కైవాసం చేసుకుంది.ఈ కార్యక్రమంలో మాత్య జ్యోతిరావు పూలే రాష్ట్ర అధ్యక్షులు కే.యం.గురు చరణ్,యువజన రాష్ట్ర అధ్యక్షుడు పి.మహేందర్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎం.ప్రభాకర్,జ్యోతిరావు పూలే రాష్ట్ర యువసేన అధ్యక్షులు జి.నరేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వసమాల శివ చరణ్,శ్లోక హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎం.నాగేష్,అమిత టీచర్ అభిషేక్,కే.యం.స్కూల్ పిటి సార్ సుక్పాల్ సింగ్,రత్నేష్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల నుంచి నెగ్గి నిలిచిన వ్యాపారం..

**15 ఏళ్లుగా కంగనహాల్&మొబైల్ షాప్ విజయగాథ..**

**పొగుల మల్లేష్కవిత దంపతుల ప్రేరణాత్మక ప్రయాణం..**



**చెన్నూర్,జనవరి03(సూర్యరేఖ)** వ్యాపార రంగంలో విజయం సాధించడం అంత సులభం కాదు.ఎన్నో కష్టాలు,నష్టాలు అనుభవాలు దాటుకుంటేనే నిలకడైన విజయం లభిస్తుంది. అలాంటి విజయానికి నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తున్నారు. కంగనహాల్ గ్రామానికి చెందిన పొగుల మల్లేష్ మరియు ఆయన భార్య కవిత ప్రారంభదశలో మల్లేష్ దంపతులు ఇతర వ్యాపారాలు ప్రారంభించినప్పటికీ ఆశించిన లాభాలు రాక నష్టాలను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ నిరాశ చెందకుండా,కష్టాలను సవాలుగా తీసుకొని చివరకు మొబైల్ వ్యాపార రంగంలో అడుగుపెట్టారు.చిన్న స్థాయిలో ప్రారంభించిన మొబైల్ షాప్ను క్రమంగా అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకువచ్చారు.గత15 సంవత్సరాలుగా కంగనహాల్ మరియు మొబైల్ ఫోన్ల విక్రయాలు,రిపేరింగ్,యాక్సెసరీస్ వంటి సేవలను అందిస్తూ మల్లేష్కవిత దంపతులు స్థానికుల నమ్మకాన్ని సంపాదించారు. నాణ్యమైన సేవలు, నిజాయితీగా వ్యవహరించడం,స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉండటమే ఈ వ్యాపార విజయానికి ప్రధాన కారణమని గ్రామస్తులు పేర్కొంటున్నారు.ఒకప్పుడు నష్టాలతో సతమతమైన పరిస్థితి నుంచి,నేడు స్థిరమైన ఆదాయం,మంచి పేరు ప్రతిష్ఠలు పొందే స్థాయికి చేరుకోవడం వీరి పట్టుదలకి నిదర్శనం.ఈ విజయం కేవలం ఒక వ్యాపార గాథ మాత్రమే కాదు,ఓటమి ఎదురైనా వెనుకడుగు వేయకూడదనే సందేశాన్ని అందరికీ చాటిచెప్పే కథగా నిలుస్తోంది.పొగుల మల్లేష్కవిత దంపతుల జీవన ప్రయాణం నేటి యువతకు,కొత్తగా వ్యాపారం ప్రారంభించాలను కునే వారికి ఒక గొప్ప ప్రేరణగా మారింది. కష్టపడితే, నమ్మకంతో ముందుకు సాగితే విజయం తప్పక లభిస్తుందనే విషయాన్ని వీరి కథ స్పష్టంగా తెలియజేస్తోంది.

# ఆర్పీఐ(ఎ) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**మందమర్రి,జనవరి03(సూర్యరేఖ):** రిపబ్లికన్ పార్టీ (అధవాలే) ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195 వ జయంతి వేడుకలను ఘనంగా సన్మానించారు. పట్టణంలోని మనోవికాస్ పాఠశాలలో శనివారం నిర్వహించిన ఆర్పీఐ(ఎ) పార్టీ ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పెన్నులు,నోటు పుస్తకాలు,పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సావిత్రిబాయి పూలే 1831లో మహారాష్ట్రలోని సతారా జిల్లా నయగాం గ్రామంలో జన్మించిన ఆమె భారతదేశంలో దళితులు అణగారిన వర్గాల వారి సంక్షేమానికి కృషి చేశారన్నారు.భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహించి తన సొంత ఖర్చులతో పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళల విద్యాభివృద్ధికి విశేష కృషి చేశారన్నారు. సావిత్రిబాయి పూలే ఉపాధ్యాయురాలి గానే మంచి కవయిత్రి, గొప్ప రచయిత్రి అని ఆమె సేవలను కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున సర్వేపల్లి రాధాకృష్ణతో పాటు సావిత్రిబాయి పూలే చేసిన పనుల గురించి విద్యార్థులకు వివరించాలని అదే మనం ఆమెకు ఇచ్చే గౌరవం అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్పీఐ (ఎ) రాష్ట్ర కార్యదర్శి గుడికందుల తిరుపతి,జిల్లా అధ్యక్షులు ఎండీ రహమత్ ఖాన్,జిల్లా ఉపాధ్యక్షులు గరిగే వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి దర్శనాల వెంకటస్వామి జిల్లా నాయకులు పులిపాక శ్రీనివాస్,లక్కాకుల శ్రీనివాస్ మామిడిపల్లి ప్రకాష్,ఉప్పలేటి శంకర్, కొప్పుల సంజీవ్,రాధారపు శంకర్,భారతపు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి,తాండూర్‌లో సర్పంచుల సన్మాన కార్యక్రమాల్లో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ





**బెల్లంపల్లి,జనవరి03(సూర్యరేఖ):**తాండూర్ మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎండి ఈసా తల్లి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,ఈసా నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ సందర్భంగా కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తల్లి మృతి తీరని లోటని పేర్కొంటూ,ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం తాండూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో వంశీకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మండలంలోని పలు గ్రామాల సర్పంచులను శాలువాలు,పుష్పగుచ్ఛాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గ్రామపాలనలో సర్పంచుల పాత్ర కీలకమని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. త్రాగునీరు పారిశుద్ధ్యం రహదారులు వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని,అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందేలా చూడాలని తెలిపారు.గ్రామ సభలను క్రమం తప్పకుండా నిర్వహించి ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్ర, దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శీతాకాలం శిభిరం ఏడవ రోజు ముగింపు





**ఖమ్మం,జనవరి03(సూర్యరేఖ)**కల్లూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ సీసీ శీతాకాల శిభిరం ఏడవ రోజు ముగింపు సభ ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్.వాలంటీర్లు ర్యాలీ నిర్వహించి ప్రత్యేక శిభిరంలో ఏడు రోజులు గ్రామస్తులతో ప్రత్యేక ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ప్రత్యేక శిభిరంలో భాగంగా ఏడవ రోజు పిఓ,బి.వీరభద్రరావు ఆధ్వర్యంలో ముగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పెద్దల సమక్షంలో ఎన్ఎస్ఎస్ వారి అనుభవలలో గ్రామస్తులతో పంచుకోవడం జరిగింది.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ. గ్రామంలో ఈ విద్యార్థులు చేసిన పనులు అవగాహన కార్యక్రమాలు సర్వేలు ఇంటింటి సర్వే తమకు ఎంతో సంతృప్తిని కలిగించాయని గ్రామస్తులు తెలిపారు. ఎన్ఎస్ఎస్,పిఓబి.వీరభద్రం మాట్లాడుతూ..ప్రతి విద్యార్థి,విద్యార్థినీలు తమ పూర్తి సామర్థ్యంతో గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి నడుం కట్టు ముందుకు సాగిన తీరును చూసి గ్రామస్తుల అందరి చేత మన్నన పొందే విధంగా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు.ఎన్ఎస్ఎస్,ప్రత్యేక శీతాకాలం శిబిరం ఏడవ రోజు ముగింపు కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్స్ పంపిణీ చేయడం జరిగింది.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కే షకీలాభాను మాట్లాడుతూ. విద్యార్థులు పిఓని అభినందించి ఎన్ఎస్ఎస్ కార్యక్రమం గురించి గొప్పగా వివరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కే.శ్రీనివాసరావు కిరణ్,ప్రసన్న వరలక్ష్మి శ్రీరాములు పుల్లారావు జ్యోతి కళావతి రాజు,నాగమణి,రజిత,జ్యోతి రాజేష్ గ్రామ పెద్దలు యాలాద్రి రామకృష్ణ నారాయణ శ్రీనివాసరావు పాల్గొని ఎన్ఎస్ఎస్ వారు చేసిన పనులను వారిని అభినందించారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ఆటో యూనియన్ నాయకుల ముందస్తు అరెస్ట్



**మందమర్రి,జనవరి03(సూర్యరేఖ):** రాష్ట్ర ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునివ్వగా పట్టణంలోని ఆటో యూనియన్ సభ్యులను శనివారం తెల్లవారుజామున పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆటో యూనియన్ పట్టణ అధ్యక్షులు మొయ్య రాంబాబు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలయ్యే వరకు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని తెలిపారు.అరెస్ట్ అయిన వారిలో తడిగొప్పుల రవిరాజా,బత్తిని రాజేష్,పంబాల శ్రీనివాస్, చొప్పరి లక్ష్మణ్ పట్టణ ఆటో యూనియన్ నాయకులు,ఆటో డ్రైవర్స్ ఉన్నారు.

## టూరిజం అభివృద్ధి కోసం జాయింట్ సర్వే నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**



**కామారెడ్డి,జనవరి03(సూర్యరేఖ):** జుక్కల్ మండలం కౌలాస్ గ్రామంలో ఉన్న చారిత్రక కౌలాస్ కోట ముందు గల ప్రభుత్వ భూమిలో టూరిజం అభివృద్ధి చేపట్టేందుకు అవసరమైన స్థల పరిశీలన కోసం రెవెన్యూ,అటవీ శాఖ అధికారులు సంయుక్తంగా (జాయింట్ సర్వే) నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశించారు.శనివారం తన ఛాంబర్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి సంబంధిత భూమి పరిస్థితులు,ప్రభుత్వ భూమి హద్దులు,అటవీ పరిధి అంశాలను సమగ్రంగా పరిశీలించి,టూరిజం అభివృద్ధికి అనువైన ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు.జాయింట్ సర్వే నివేదికను త్వరితగతిన సమర్పించాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ కిరణ్మయి,అటవీ శాఖ అధికారి నిఖిత,ఫారెస్ట్,రెవెన్యూ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చదువుల తల్లి సాయిత్రిబాయి పులే జయంతి వేడుకలు



**దామరగిద్ద,జనవరి03(సూర్యరేఖ):**దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి గ్రామంలో శనివారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గోవిందు అధ్యక్షతన మొదటి మహిళా చదువుల తల్లి సాయిత్రి బాయిపూలే జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి,మాజీ సర్పంచ్ నారాయణ,వార్డు సభ్యులు నర్సింహ,బాలప్పతో పాటు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న టీఎన్జీవో సభ్యత్వ నమోదు





**మంచిర్యాల,జనవరి03(సూర్యరేఖ):** టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంచిర్యాల జిల్లా కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు.టీఎన్జీవో జిల్లా అధ్యక్షులకు హెచ్ డబ్ల్యువో డిపార్ట్మెంట్ వారి తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.జిల్లా కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యాలయం జిల్లా కార్యాలయంలో టిఎన్జీవో జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి విచ్చేయగా,విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు విచ్చేయగా జిల్లా సహకార శాఖ కార్యాలయంలో మొత్తం 25 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వం తీసుకున్నారు.టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరికి తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోసిన్ అహ్మద్ కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష,కార్యదర్శులు,సభ్యులు కలిపి రెండు రోజుల లో మీ యూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని,సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉంచాలని కోరారు.జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా సమస్యల పరిష్కారంలో టీఎన్జీవో జిల్లా కమిటీ ముందుంటుందని తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# యువత శక్తికి నిదర్శనం..రామాయంపేటలో సగర యూత్ కమిటీ ఎన్నికలు పూర్తి

సూర్యరేఖ ప్రత్యేక కథనం.

**రామాయంపేట జనవరి03(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో సగర యూత్ కమిటీ నూతన కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహం, ఉత్కంఠ, ప్రజాస్వామ్య స్ఫూర్తితో ఘనంగా ముగిశాయి. పట్టణంలోని శ్రీచిత్తారమ్మ దేవాలయంలో నిర్వహించిన ఈ ఎన్నికలు యువత ఐక్యతకు, ప్రజాస్వామ్య విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి. యువత భారీ సంఖ్యలో పాల్గొనడంతో చివరి క్షణం వరకూఎన్నికల వాతావరణం హోరాహోరీగా కొనసాగింది. అధ్యక్ష పదవికి మొదట ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, మెక్కొండ వంశీ నామినేషన్ ఉపసం హరణ తర్వాత మర్కు రాజు,మర్కు సతీష్ ల మధ్య నేరుగా పోటీ నెలకొంది. పోలింగ్ అనంతరం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో మర్కు రాజుకు 19 ఓట్లు,మర్కు సతీష్‌కు13 ఓట్లు లభించాయి. దీంతో ఆరు ఓట్ల స్పష్టమైన మెజారిటీతో మర్కు రాజు సగర యూత్ కమిటీ అధ్యక్షుడిగా ఘన విజయం సాధించారు. ఉపాధ్యక్ష పదవికి మర్కు శ్రీకాంత్ మెక్కొండ వంశీ మధ్య చివరి ఓటు వరకూ ఉత్కంఠ కొనసాగింది. ఫలితాల్లో మర్కు శ్రీకాంత్‌కు 15 ఓట్లు,మెక్కొండ వంశీకి 14 ఓట్లు రావడంతో కేవలం ఒక్క ఓటు తేడాతో మర్కు శ్రీకాంత్ ఉపాధ్యక్ష పదవిని దక్కించుకున్నారు.



ఫలితాలు వెలువడగానే గెలుపొందిన అభ్యర్థులు ఆనందోత్సాహాలతో సంబరాలు చేసుకోగా, సభ్యుల శుభాకాంక్షలతో దేవాలయ ప్రాంగణం ఉత్సవ వాతావరణాన్ని సంతరించుకుంది. కమిటీ సభ్యుల ఏకగ్రీవ నిర్ణయంతో కోశాధికారిగా దోమకొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా రామరావు శ్యాములు నియమితులయ్యారు. అలాగే సలహాదా రులుగా మెక్కొండ వంశీ,రామరావు అజేష్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మర్కురాజు మాట్లాడుతూ. సగర యువత ఐక్యతతో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామని,సంఘ ఆధ్వర్యంలో శ్రీ చిత్తారమ్మ దేవాలయం అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. సభ్యులందరి సహకారంతో సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ ఎన్నికలు పూర్తి పారదర్శకతతో, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించ బడినట్లు కమిటీ సభ్యులు ప్రశంసించారు. నూతన కార్యవర్గం సంఘ అభివృద్ధికి నిబద్ధతతో పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. విధి నిజం టీవీ తరపున సగర యూత్ కమిటీ నూతన కార్యవర్గానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ యువత ఐక్యతకు ఇది ఒక కొత్త ఆరంభమని విధి నిజం టీవీ యజమాన్యం రామారపు యాదగిరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజల సంఘం సభ్యులు సగర యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గారు స్పందించరా

**అధ్వానంగా మారిన రోడ్డు**
**ఇబ్బందులు ఎదుర్కొంటున్న కాలనీవాసులు**
**చూసి చూడనట్లుగా రాజకీయ నాయకులు**
**సంబంధిత అధికారుల పట్టింపు కరువు**

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా,జనవరి03(సూర్యరేఖ):** మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ముందు నుండి జామ మసీద్ కు వెళ్లే రోడ్డు చాలా అధ్వానంగా మారింది. కాలనీలో నివసించే దాదాపు1500 మంది జనాభా ఉండగా ఆ రోడ్డు గుండ నిత్యకృత్యం బైక్లపై వాహనాలపై వందల మంది రాకపోకలు నిర్వహిస్తుంటారు. ఆ రోడ్డు గుంతల మయంగా మారడంతో గర్భిణీలు వృద్ధులు బైక్లపై వెళ్లే ఉద్యోగులు నానా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఎల్లప్పుడు ఫారెస్ట్ రోడ్డు హరిత రెస్టారెంట్ లో కార్యక్రమాలు నిర్వహించేటటువంటి ఎమ్మెల్యే కూడా రోడ్డుపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫారెస్ట్ కార్యాలయం గుండా హరిత రెస్టారెంట్ కు నిత్యకృత్యం మన అడవి అందచందాలను వీక్షించడానికి ఇతర రాష్ట్రాల నుండి విహారయాత్రకు వచ్చినప్పుడు ఈ రెస్టారెంట్ లోని బస చేస్తారు. ఇంత ముఖ్యమైనటువంటి ఈ రహదారిని స్థానిక సంబంధిత అధికారులు కూడా దృష్టి సారించకపోవడం శోచనీయం అని కాలనీవాసులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక ఖానాపూర్ నియోజకవర్గఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్ స్థానిక ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు స్పందించి జన్నారం ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం నుండి జామా మసీదుకు వెళ్లే రోడ్డు గుంతలమయం లేకుండా రోడ్డు వేసి ఆ కాలనీవాసులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

**జన్నారం ఎఫ్డీఓ వివరణ....**

జన్నారం స్థానిక ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ వివరణ కోరగా మా అటవీ శాఖ కార్యాలయాలు ఉన్నంత మాత్రాన ఈ రోడ్డుపై ఎలాంటి ఆంక్షలు లేవని దీనిపై ప్రజాప్రతినిధులు అధికారులు రోడ్డు వేసుకోవచ్చని అందులో రోడ్డు పరిధిలో మా




అభ్యంతరాలు ఏమీ ఉండవని తెలిపారు.

# బాలిక విద్యతో సమాజాభివృద్ధి

**పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ**

**మంచిర్యాల,జనవరి03(సూర్యరేఖ)**బాలికా విద్యతో కుటుంబ,సమాజం అభివృద్ధి చెందుతుందని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణ అన్నారు. శనివారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహావిష్కరణ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,మండల తహసిల్దార్ రామచందర్, డి.సి.సి. అధ్యక్షులు రఘునాథ్ రెడ్డిలతో కలిసి హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ. బాలిక విద్య ద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందని తెలుపుతూ మహిళలు చదువుకునేందుకు విశేష కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి రోజున విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. ఇల్లు బావుంటేనే సమాజం బాగుంటుందని తెలిపారు. సావిత్రిబాయి పూలే తన భర్తతో కలిసి బాల్య వివాహాలు,సతీసహగమనం లాంటి దురాచారాలను అరికట్టేందుకు అహర్నిశలు కృషి చేశారని,భారతదేశ తొలి మహిళా



ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే అందించిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. మాలిల సమస్యలను కేంద్ర దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని,మాలీ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఎం.పి.లాడ్స్ నిధులనుండి సహకరిస్తానని తెలిపారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలలో 5 వేల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు అయ్యాయని మంచిర్యాల జిల్లాలో వందే భారత్ ట్రైన్ నిలుపుదల చేయడంతో ఎంతో మందికి ఉపయోగకరంగా ఉందని,తద్వారా రైల్వే శాఖకు ఆదాయం పెరిగిందని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు



కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తుందని,ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్య ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, విద్యతోనే సమాజంలో మార్పు సాధ్యపడుతుందని తెలిపారు. మహిళా విద్యతో కుటుంబం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీని రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారు.. స్పీకర్‌పై గంగుల కమలాకర్ ఫైర్

**మాజీ మంత్రి గంగుల కమలాకర్**

**హైదరాబాద్ :** ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని అవమానాలు ఎదుర్కోలేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కిరణ్‌కుమార్ రెడ్డి అప్పట్లో స్పీకర్‌గా ఉండే అని.. ఆ తర్వాత మనోహర్ అయ్యారని.. అయినా ఉద్యమ సమయంలో ఇలాంటి అవమానాలు జరగలేదని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న సభ్యులు అందరికీ సమాన హక్కులు ఉంటాయని అప్పటి స్పీకర్ మనోహర్ తమకు సమయం ఇచ్చేదని గుర్తుచేశారు. కానీ నిన్న అసెంబ్లీలో స్పీకర్ తీరు బాధాకరమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా నిర్బంధం చేయలేదని.. మా గొంతు నొక్కలేదని గంగుల కమలాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలిపోయిన మోటార్లు, ఎండిపోయిన పంటలను అసెంబ్లీకి తీసుకొనిపోయామని గుర్తుచేశారు. పక్షపాత వైఖరితో ఉండకండి అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హితవు పలికారు. మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రికి ఎలాంటి హక్కు ఉంటుందో అందే అందరు సభ్యులకు ఉంటుందని తెలిపారు. మా హక్కుల కోసమే మాట్లాడామని చెప్పారు. నిన్న అసెంబ్లీలో గిల్లికజ్జాలు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూశాడని గంగుల కమలాకర్ అన్నారు. మమ్మల్ని తిట్టేందుకే సభకు వచ్చాడని, కడుపునిండా తిట్టి వెళ్లాడని విమర్శించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి రెండు గంటలు మాట్లాడతాడా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎజెండా కూడా పొద్దున రెండుగంటలకు ఇస్తారా అని మండి పడ్డారు. ఉపాధి హామీ పథకంపై మాట్లాడటానికి నేను, జగదీశ్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వమని చెప్పడమేంటని స్పీకర్‌పై గంగుల కమలాకర్ మండిపడ్డారు. ముఖ్యమంత్రికి మేం భజన చేయాలా అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అసెంబ్లీ హుందాగా నడిచిందని తెలిపారు. గత స్పీకర్ ప్రతిపక్షాలకు తగినంత సమయం ఇచ్చేవారని గుర్తుచేశారు. ప్రస్తుత స్పీకర్ బీఆర్ఎస్ సభ్యుల గొంతు నొక్కేందుకు పనిచేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీని గాంధీ భవన్‌లా, రేవంత్ ప్యాలెస్‌లా నడిపిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి భజన చేసేందుకు అసెంబ్లీకి వెళ్లాలా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఫ్యూచర్ సిటీ తర్వాత... ముందు మాకు రోడ్డు వేయండి

**ఏండ్లు గడుస్తున్న రోడ్డు పనులు పూర్తి చేయలేదంటూ కుటుంబాలతో కలిసి ర్యాలీ చేపట్టిన అపర్ణ వాసులు**

**కోట్లలో పన్నులు కడుతున్నాం... కనీస వసతులు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు**

**రంగారెడ్డి :** శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్ పోలి?స్ స్టేషన్ పరిధిలో అపర్ణ హిల్ పార్క్, అపర్ణ సిలికాన్, అపర్ణ గార్డెనియాల నివాసితులు శనివారం రోడ్డెక్కారు. తమ ఇండ్లకు వెళ్ళేందుకు సరైన రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని, అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదంటూ అవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబాలతో కలిసి ర్యాలీగా రోడ్డుపైకి వస్తేన్నన మా బాధలు అర్థం చేసుకుంటారని వేలాది మందితో అపర్ణ హిల్ పార్క్ నుంచి చందానగర్ జీహెచ్ఎంసి కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించామన్నారు. మియాపూర్ సర్కిల్ ముట్టడించారు. 2023లో ఎమ్మెల్యే గాంధీ మా సమస్యను అసెంబ్లీలో చర్చించడంతో సమస్య తీరుతుంది అనుకున్నాం. కానీ ఆయన మరోసారి ఎమ్మెల్యేగా గెలిచాడే తప్ప మా రోడ్డు పురోగతి సాధించలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసిన, నేటి వరకు పనులు పూర్తి చేయలేదని, ఇప్పుడు మరోసారి శంకుస్థాపన చేసి రోడ్డు పై ఏర్పడిన గుంతలను మూస్తూ ప్యాచ్ వర్క్ చేస్తున్నారంటూ మండి పడ్డారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలే ఇబ్బందులకు గురవుతున్నారని, అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం మంచిగా ఉన్నారంటున్నారు. కోట్లలో పన్నులు చెల్లిస్తున్నాం.. సరైన వస్తతులు కల్పించే బాధ్యత ప్రభుత్వం పై లేదా అంటూ ప్రశ్నించారు. గతుకుల రోడ్డుపై ప్రయాణించాలంటే భయంగా ఉందని, గర్భిణీలు ఈ రోడ్డు పై ప్రయాణం చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డు పనులు పూర్తి చేసి మా ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నట్లు తెలిపారు.

## ఇదే కాంగ్రెస్‌కు, బీఆర్ఎస్‌కు ఉన్న తేడా.. ఉత్తమ్‌పై హరీశ్‌రావు ధ్వజం

**హైదరాబాద్ :** మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. "అసెంబ్లీలో ఆడియో?విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోము." అని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## మాంటిస్సోరి పాఠశాలలో గణిత దినోత్సవ సంబరాలు..

**ప్రాజెక్టు వర్క్‌తో ప్రతిభ కనబరచిన విద్యార్థులు**



**మందమర్రి,జనవరి03 (సూర్యరేఖ)** పట్టణంలోని మాంటిస్సోరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గణిత దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులలోని గూఢంగా దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసుకొచ్చే ప్రయత్నాన్ని పాఠశాల కరస్పాండెంట్ పోల్ శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సుజాత తీసుకొని విద్యార్థులకు ప్రాజెక్టు వర్క్ లను అప్పగించారు. ఈ ప్రాజెక్టు వర్క్ లో వారి వారి నైపుణ్యాలకు దీటుగా విద్యార్థులు ప్రాజెక్టులను తయారుచేసి ప్రతి ఒక్కరి మన్ననలు పొందారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీసి వారు రూపొందించిన ప్రాజెక్టులు అద్భుతంగా తీర్చిదిద్దారు. వాటి యొక్క విధానం,పనితీరు తదితర వివరణను కూడా ఇస్తూ అందరిలో గుర్తింపును తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పోల్ శ్రీనివాస్,ప్రిన్సిపాల్ పోల్ సుజాత మాట్లాడుతూ...గణిత దినోత్సవ సంబరాలలో భాగంగా పిల్లలలో దాగి ఉన్న నైపుణ్యాలను వారికి పరిచయం చేసే దిశగా ఈ కార్యక్రమం నిర్వహించామని,తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,